RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | శుక్రవారం, జూన్ 12, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 54 | పేజీలు: 8 | వెల : రూ.1



## కోలివింగ్ హాస్టల్స్‌లో ఏం జరుగుతోంది?



## రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు: మంత్రి పొంగులేటి

హైదరాబాద్, జూన్ 11 రాష్ట్రంలోని అన్ని ఆర్డీవో, తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలను నిర్మించనున్నట్లు తెలంగాణ రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఈరోజు అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలకు గౌరవప్రదమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.తొలి దశలో భాగంగా 125 తహసీల్దార్, 11 ఆర్డీవో కార్యాలయాలకు ఒకే నమూనాలో కొత్త భవనాలను నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అద్దె ఇళ్లలో, శిథిలావస్థలో ఉన్న కార్యాలయాల సమస్యకు దీని ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు తుది డిజైన్లను ఖరారు చేస్తామని తెలిపారు. భవన నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.మరోవైపు, ఓఆర్ఆర్ పరిధిలోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి ఆధునిక సమీకృత భవనాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్, పటాన్‌చెరు, కోహెడలలో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. గత ప్రభుత్వం

(మిగతా 2వ పేజీలో)

# TRS పేరుపై వందల అభ్యంతరాలు

### అదే పేరుతో మరో రెండు పార్టీలు కూడా - కవితకు షాక్ తప్పదా?

హైదరాబాద్, జూన్ 11 : తెలంగాణ సెంటిమెంట్‌ను తిరిగి రగిల్చి, రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేయాలని తెలంగాణ రక్షణ సేన పేరుతో సరికొత్త ప్రయాణాన్ని ప్రారంభించిన కల్వకుంట్ల కవితకు ప్రారంభంలోనే ఊహించని చట్టపరమైన చిక్కులు ఎదురవుతున్నాయి. బీఆర్ఎస్ నుంచి బహిష్కరణకు గురైన తర్వాత సొంతంగా రాజకీయ అస్తిత్వం కోసం కవిత ఈ కొత్త పార్టీని ప్రకటించారు. అయితే, భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రజాభిప్రాయం, అభ్యంతరాల కోసం పత్రికా ప్రకటన జారీ చేసిన తరుణంలో.. ఆమె ఎంచుకున్న ు=ూ అనే సంక్షిప్త నామంపై ఈసీకి ఏకంగా 600 నుండి 700 వరకు భారీ సంఖ్యలో అభ్యంతరాలు రావడం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వివాదాన్ని మరింత క్లిష్టంగా మారుస్తూ.. కవిత కంటే ముందే మహారాష్ట్రలోని సోలాపూర్‌కు చెందిన తెలంగాణ రాష్ట్రసామాజిక సేన అనే మరో ప్రాంతీయ పార్టీ కూడా ఇదే ు=ూ అనే సంక్షిప్త నామంతో గుర్తింపు కోసం కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. కవిత నేతృత్వంలోని టీఆర్ఎస్ మే మొదటి వారంలో పత్రికా ప్రకటనలు ఇవ్వగా.. సోలాపూర్ ఆధారిత పార్టీ అంతకంటే ముందే ఏప్రిల్ చివరి వారంలోనే జాతీయ దినపత్రికలలో నోటిఫికేషన్ ఇచ్చింది. వీటికి తోడు, ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం పరిధిలో తెలంగాణ రక్షణ సమితి డెమోక్రటిక్ , 'తెలంగాణ రాజ్య సమితి అనే రెండు చిన్న పార్టీలు నమోదై ఉండటం కవిత వ్యూహాలకు పెద్ద బ్రేక్‌గా



మారింది. మరోవైపు, ఈ వ్యవహారంలో భారత్ రాష్ట్ర సమితి కూడా అధికారికంగా రంగంలోకి దిగి ఈసీకి లిఖితపూర్వక ఫిర్యాదు చేసింది. గతంలో కేసీఆర్ నాయకత్వంలో 14 ఏళ్ల పాటు ఉవ్వెత్తున సాగిన ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి తెలంగాణ రాష్ట్ర సమితి పేరే బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచింది. ఈ పేరు ప్రజల మనస్సుల్లో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ఓటర్లలో ఇప్పటికీ

(మిగతా 2వ పేజీలో)



# బండికి బ్రేకులు..

కరీంనగర్, జూన్ 11, (వాయిస్ టుడే ) : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ దూరంగా ఉండబోతున్నారా? ఈసారి ప్రచారంలో పాల్గొనే అవకాశం లేదా? గత ఎన్నికల్లో పార్టీ కార్పొరేటర్స్ గెలుపులో కీలకంగా వ్యవహరించారని పేరున్న బండి ఇప్పుడెందుకు దూరం అవుతారు? పార్టీలో అసలా చర్చ ఎందుకు జరుగుతోంది? అది బండి వ్యక్తిగతమా లేక పార్టీ నిర్ణయమా? తెలంగాణలో పదవీ కాలం ముగిసిన మున్సిపల్ కార్పొరేషన్స్‌కు, గత ఎన్నికల టైంలో వివిధ కారణాలతో ఆగిన మరికొన్ని మున్సిపాలిటీలకు త్వరలోనే ఎలక్షన్స్ జరిగే అవకాశం ఉంది. రాష్ట్రంలోని అన్ని పార్టీలు అందుకు సన్నద్ధం అవుతున్నాయి. ఆ దిశగా కమలం పార్టీ కూడా గ్రౌండ్ వర్క్ మొదలుపెట్టింది. పాత గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మూడు కార్పొరేషన్‌లు, వరంగల్ , ఖమ్మం మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుగుతాయి. గత ఎన్నికలలో బీజేపీ గ్రేటర్ పరిధిలో, వరంగల్ లో చెప్పుకోతగ్గ సీట్లే గెలుచుకుంది. గ్రేటర్ హైదరాబాద్‌లో ఎవరూ ఊహించనన్ని సీట్లు సాధించింది. అప్పట్లో పార్టీ ఆ స్థాయిలో పనితీరు కనబరచడానికి కారణం నాడు రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బండి సంజయ్ చేసిన ప్రచారం ఆయన ప్రసంగాలేనన్న అభిప్రాయం స్థానిక కేడర్‌లో ఉంది. బండి పార్టీలో జోష్ తీసుకురావడంతోపాటు ప్రజలను పార్టీ వైపు

(మిగతా 2వ పేజీలో)

# ఆంధ్రప్రదేశ్‌లో కూడా కాక్రోచ్‌లు రోడ్లపైకి వస్తాయి

### చంద్రబాబుకు వైఎస్ జగన్ హెచ్చరిక

విజయవాడ, జూన్ 11 : తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీలోని చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా రాష్ట్రంలో జరిగిన డీఎస్సీ నియామకాల్లో చోటుచేసుకున్న అవకతవకలు, లీకులు, స్కాములపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా కాక్రోజ్‌లు, జెన్జీలు రోడ్లపైకి వస్తారని జాగ్రత్తగా ఉండాలని చంద్రబాబుకు హెచ్చరించారు. డీఎస్సీ నియామక ప్రక్రియలో వెలుగులోకి వస్తున్న అక్రమాలు తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేశాయని వైఎస్ జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం 16 వేల పోస్టుల భర్తీలోనే ఇంత ఘోరంగా స్కాములు, లీకులు జరగడం దేశ చరిత్రలోనే ఎక్కడా చూడలేదన్నారు. చంద్రబాబు ప్రభుత్వం లక్షల మంది నిరుద్యోగ యువత ఆశలను, ప్రతిభావంతుల జీవితాలను దారుణంగా దెబ్బతీసిందని మండిపడ్డారు. డీఎస్సీ అంటే నిరుద్యోగుల భవిష్యత్తు అని, అలాంటి పవిత్రమైన నియామక ప్రక్రియను కూడా అవినీతిమయం చేయడం దారుణమని ధ్వజమెత్తారు. చంద్రబాబు రాజకీయ జీవితమంతా అబద్ధాలు, మోసాలు, దగాతోనే సాగిందని వైఎస్ జగన్ ఎద్దేవా చేశారు. అబద్ధానికి, వెన్నుపోటుకు, స్కాముకు ఒక షర్టు, ప్యాంటు తొడిగితే అది చంద్రబాబు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల



ముందు సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంటూ ఇచ్చిన హామీల నుంచి.. తాజాగా టీచర్ల రిక్రూట్‌మెంట్ వరకు బాబు ప్రతి అడుగులోనూ మోసమే కనిపిస్తోందన్నారు. కేవలం 16 వేల పోస్టులకే లీకులు, స్కామ్‌లు జరుగుతుంటే.. దీనికి మళ్లీ మెగా డీఎస్సీ అని పేరు పెట్టడానికి చంద్రబాబుకు ఏమాత్రం అర్హత లేదని నిలదీశారు. ఇలాంటివి చూసిన యువత రోడ్డుపైకి వస్తారని, జెన్జీలు, జెన్‌ఆల్ఫాలు, కాక్రోజ్‌లు ఏదో రూపంలో చంద్రబాబును అధికారం నుంచి

(మిగతా 2వ పేజీలో)

# దడ పుట్టించిన తొలి వర్షం..

హైదరాబాద్, జూన్ 11, (వాయిస్ టుడే ) : హైదరాబాద్ నగరవాసులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు ఎట్టకేలకు రాష్ట్రాన్ని తాకాయి. ఎండ తీవ్రతతో అల్లాడిపోయిన భాగ్యనగరానికి తొలకరి పలకరింపు ఎంతో ఉపశమనాన్ని ఇస్తుందని భావించినప్పటికీ.. ఈ వాన మాత్రం సున్నితంగా, ఆనందంగా డాన్సులు వేసేలా లేదు. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన ఉగ్రరూపం దాల్చి నగరవాసులను ఒక్కసారిగా దడదడలాడించింది. మంగళవారం సాయంత్రం ఆకాశం ఒక్కసారిగా అంధకారమయమై, ఒక భారీ ఉరుముల, మెరుపుల వర్షం నగరంలోకి ప్రవేశించడంతో వాతావరణం క్షణాల్లో మారిపోయింది.వాతావరణ పరిశీలకుల హెచ్చరికల ప్రకారం.. అమీన్‌పూర్, పటాన్‌చెరు, బాచుపల్లి మీదుగా అంచెలంచెలుగా విస్తరించిన ఈ భారీ మేఘాల గుంపు, గంటల వ్యవధిలోనే హైదరాబాద్ మహా నగరాన్ని పూర్తిగా చుట్టేసింది. పశ్చిమ, మధ్య హైదరాబాద్ పరిధిలోని ఐటీ కారిడార్‌తో పాటు దాదాపు అన్ని ప్రాంతాల్లో ఉరుముల గర్జనలతో కూడిన కుండపోత వాన కురిసింది. కేవలం గంట వ్యవధిలోనే కొన్ని ప్రాంతాల్లో 40 మి.మీ నుండి 50 మి.మీ వరకు వర్షపాతం నమోదు కావడంతో.. నగర రహదారులు చూస్తుండగానే చెరువులను తలపించాయి. కార్యాలయాలు ముగించుకుని ఇళ్లకు తిరుగు ప్రయాణమైన వేలాది మంది ఉద్యోగులు, సాధారణ



ప్రజలు ఈ ఆకస్మిక వాన దెబ్బకు తడిసి ముద్దయ్యారు. ఈ భారీ వర్షం కారణంగా నగరంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది. ముఖ్యంగా మాధాపూర్, గచ్చిబౌలి, కూకట్‌పల్లి, మియాపూర్, బంజారాహిల్స్, పంజాగుట్ట వంటి రద్దీ ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. రోడ్లపై చేరిన మోకాల్లోతు నీరు, లోతట్టు ప్రాంతాల్లో జలమయమైన రహదారుల వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వానకు తోడు నగరంలోని పలు ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు విరిగిపడటం,

(మిగతా 2వ పేజీలో)

# యాక్టివ్ పాలిటిక్స్ కు మల్లారెడ్డి దూరం?



రంగారెడ్డి, జూన్ 11, (వాయిస్ టుడే ) : తెలంగాణ రాజకీయా ల్లో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న మాజీ మంత్రి, మేడ్చ ల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి (బి ఆర్ ఎస్) ఎన్నికల్లో పో టీ చేయవద్దని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. బి ఆర్ ఎస్ అ ధిష్టానం టికెట్ ఇస్తే తన పెద్ద కుమారుడు మహేందర్ రెడ్డిని బరిలోకి దింపాలని భావిస్తున్నారు. మాజీ మంత్రి మల్లారెడ్డి బిజెపిలో చేరుతారని ఇటీవల సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది.ఎంపీ తో పాటు 5 ఎమ్మెల్యే టికెట్లు ఆయన కుటుంబ సభ్యులకు ఇవ్వాలని బిజెపి అధిష్టానాన్ని అడుగుతున్నారని జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో అనుచరులు కొందరు నేరుగా మల్లారెడ్డిని ఈ విషయమై అడిగారు. తాను పోటీ చేయబోనని, టిఆర్ఎస్ టికెట్ ఇస్తే మహేందర్ రెడ్డి పోటీ చేస్తారని చెప్పారు.అంతేగాక చిన్న కుమారుడు భ ద్రారెడ్డి, కోడలు ప్రీతి రెడ్డి బిజెపిలో చేరుతారని సూటిగా చెప్పకుండా చేరుతారేమోనని అన్నారు. బిజెపిలో చేరబోనని, బి ఆర్ఎస్‌లోనే ఉంటానని చెప్పారు. మల్లారెడ్డి కోడలు ప్రీతి రె డ్డికి రాజకీయాలపై ఆసక్తి ఉంది. ఆమె బిజెపిలో చేరుతారని పార్లమెంటుకు పోటీ చేస్తారని కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. నియోజకవర్గంలో మూడు చోట్ల ఇటీవల బి ఆర్ ఎస్ సభ్యత్వ నమోదు, సర్ పై అవగాహన సమావేశాలు నిర్వహించారు. మేడ్చల్, ఘట్కేసర్ తో పాటు మరోచోట సమావేశాలు జరిగాయి. వీటికి సభ్యత్వ నమోదు జిల్లా ఇన్చార్జి రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి స్థానికంగా ఉన్నప్ప టికీ సమావేశాలకు హాజరు కాలేదు. పెద్ద కుమారుడు మహేందర్ రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జిగా హాజరయ్యారు. స్థానికంగా ఉండి సమావేశాలకు హాజరు కాకపోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. బిజెపిలోకి వెళ్తున్నందున సమావేశాలకు హాజరు కాలేదని ప్రచారం జరిగింది. మల్లారెడ్డి తీరుపై

(మిగతా 2వ పేజీలో)



## అడుగంటున్న భూగర్భ జలాలు

### ::: నగరంలో 3 శాతం మాత్రమే నీరు

హైదరాబాద్, జూన్ 11 (వాయిస్ టుడే ) : హైదరాబాద్ మహానగరం శరవేగంగా విస్తరిస్తున్న వేళ నగరవాసులను ఓ పెను ముప్పు ముంచెత్తబోతోంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో భూగర్భ జలాలు ప్రమాదకర స్థాయిలో అడుగంటుతున్నాయని కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ విడుదల చేసిన డైనమిక్ గ్రౌండ్ వాటర్ రీసోర్స్ అసెస్‌మెంట్ రిపోర్ట్ 2025 స్పష్టం చేసింది. దాదాపు 2 వేల చదరపు కిలోమీటర్ల

వాయిస్ ఆఫ్ ప్రజలు

శుక్రవారం, జూన్ 12, 2026

# రాజకీయంగా కాంగ్రెస్‌కు పరీక్ష..



వాయిస్ టుడే :హైదరాబాద్ : తెలంగాణలో బీసీ రాజకీయాలు మళ్లీ కేంద్రబిందువుగా మారుతున్న వేళ మున్నూరు కాపు సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్ బలపడుతోంది. ఇటీవల బీసీ జనగణన, బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్న నేపథ్యంలో, బలమైన బీసీ వర్గమైన మున్నూరు కాపులను విస్మరించే అవకాశం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల్లో మున్నూరు కాపు నాయకులు కీలక స్థానాల్లో కొనసాగుతుండగా, కాంగ్రెస్‌లో మాత్రం ఆ స్థాయి ప్రాతినిధ్యం లేకపోవడం పార్టీకి రాజకీయంగా ప్రతికూలంగా మారే అవకాశముందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో బీజేపీ బలపడుతున్న పరిస్థితుల్లో మున్నూరు కాపు వర్గాన్ని తిరిగి కాంగ్రెస్ వైపు ఆకర్షించాల్సిన అవసరం ఉందని పార్టీ వ్యూహకర్తలు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**ఆది శ్రీనివాస్‌తో కొత్త సంకేతాలా?**

ప్రస్తుతం ప్రభుత్వ విప్‌గా పనిచేస్తున్న ఆది శ్రీనివాస్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరించడమే కాకుండా సీఎం రేవంత్ రెడ్డికి సన్నిహితుడిగా గుర్తింపు పొందారు. వేములవాడ వంటి కీలక నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయనకు మంత్రి పదవి కల్పిస్తే ఒకవైపు మున్నూరు కాపు వర్గానికి ప్రాతినిధ్యం కల్పించినట్లవుతుందని, మరోవైపు ఉత్తర తెలంగాణలో కాంగ్రెస్ రాజకీయంగా బలోపేతం కావడానికి దోహదపడుతుందని పార్టీ వర్గాలు భావిస్తున్నట్లు సమాచారం.

**మంత్రి పదవి ఎవరికి?**

అయితే మంత్రివర్గ విస్తరణలో సామాజిక సమీకరణాలు, ప్రాంతీయ సమతుల్యత, సీనియారిటీ, పార్టీ విధేయత, భవిష్యత్ రాజకీయ అవసరాలు వంటి అనేక అంశాలు కీలకంగా మారనున్నాయి. ఈ నేపథ్యంలో ఆది శ్రీనివాస్ పేరు బలంగా వినిపిస్తున్నప్పటికీ తుది నిర్ణయం కాంగ్రెస్ అధిష్ఠానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల్లోనే ఉంది. మున్నూరు కాపులకు మళ్లీ తెలంగాణ కేబినెట్‌లో ప్రాతినిధ్యం దక్కుతుందా? ఆది శ్రీనివాస్‌కు అమాత్యయోగం కలిసివస్తుందా? కాంగ్రెస్ బీసీ సమీకరణాల్లో కీలక నిర్ణయం తీసుకుంటుందా? అనే ప్రశ్నలకు సమాధానం మంత్రివర్గ విస్తరణతోనే తేలనుంది. ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తికరంగా మారిన అంశాల్లో ఇదొకటిగా నిలిచింది.

# కోలివింగ్ హాస్టల్స్ లో ఏం జరుగుతోంది...



హైదరాబాద్, జూన్ 11, (వాయిస్ టుడే ) : హైదరాబాద్‌లో రోజురోజుకూ కో లివింగ్ కల్చర్ పెరిగిపోతోంది. ఈ క్రమంలోనే కో లివింగ్ హాస్టల్స్ పుట్టగొడుగుల్లో పుట్టుకొస్తున్నాయి. అయితే ఇలాంటి కో లివింగ్ హాస్టల్‌లలో ఉండే యువతీ యువకులు.. తమ కుటుంబాలకు ఆ విషయం చెప్పకుండా.. ప్రియుడు, ప్రియురాలితో కలిసి ఉంటున్న వారే ఎక్కువగా ఉన్నారు. ఈ క్రమంలోనే కో లివింగ్ హాస్టల్‌లలో ఉంటూ.. మనస్పర్థలు ఏర్పడి విడిపోతున్న జంటలు చూస్తూనే ఉన్నాం. మరికొందరు అయితే హత్య చేయడం లేదా ఆత్మహత్యకు చేసుకుని.. ప్రాణాలు తీసుకుంటున్నారు. ఈ కో లివింగ్ కల్చర్ పెరిగిపోవడం పట్ల నగరవాసులు తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ కో లివింగ్ హాస్టల్స్‌ను సమర్థించే వారు కొందరు, విమర్శించే వారు మరికొందరు ఉండటంతో వీటిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.కో లివింగ్ హాస్టల్స్ నిర్వహణ తీరు, అందులో అసలు ఏం జరుగుతోంది.. ఈ కో లివింగ్ హాస్టల్స్ వల్ల యూత్ ఏ రకంగా ప్రభావితం అవుతోంది అనే విషయాలను తెలుసుకునేందుకు.. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వీ హనుమంత రావు కీలక సూచనలు చేశారు. ప్రస్తుతం నగరంలో నడుస్తున్న కో లివింగ్ హాస్టల్స్‌లో అసలు ఏం జరుగుతుందో క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కో లివింగ్ హాస్టల్స్ పేరుతో అక్కడ జరుగుతున్న పరిస్థితులపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాల్సి ఉందని వీహెచ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేసి.. అది అధ్యయనం చేసిన తర్వాత.. వాటిని పూర్తిగా రద్దు చేయాలా లేక ఇంకా కఠినమైన రూల్స్ తీసుకురావాలా అనే విషయంపై ఒక క్లారిటీ వస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి కో లివింగ్ హాస్టల్స్ పరిధిలో ఏవైనా అవాంఛనీయ ఘటనలు జరిగినప్పుడు మాత్రమే మీడియా సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోందని తెలిపారు.కో లివింగ్ హాస్టల్స్‌లో ఉండటం అనేది అమ్మాయిల తప్పా లేక అబ్బాయిల తప్పా అనేది తెలుసుకోవాలని వీహెచ్ హితవు పలికారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని కనుగొనాలంటే.. ఒక హై లెవల్ కమిటీ ద్వారా సమగ్రంగా విచారణ చేయించి.. ఆ కమిటీ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలని పేర్కొన్నారు. దీంతో వీహెచ్ చేసిన సూచనపై ఆలోచించాలని రాష్ట్ర ప్రభుత్వానికి నెటిజన్లు సూచిస్తున్నారు.ఇటీవల హైదరాబాద్ గచ్చిబౌలిలో ఉన్న ఓ కో లివింగ్ హాస్టల్‌పై నుంచి ఒక యువతి దూకి ప్రాణాలు తీసుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రియుడి వేధింపులను తట్టుకోలని ప్రియురాలు.. అదే కో లివింగ్ హాస్టల్ బిల్డింగ్‌పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. అంతకుముందు కూడా గతంలో ఇలాంటి ఘటనలు జరిగిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా ఈ కో లివింగ్ హాస్టల్స్‌లో ఉండే యువతీయువకులు చేసే పనులతో పరిసరాల్లో ఉండే నగరవాసులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఖమ్మం బాలికకు హరీశ్ రావు పరామర్శ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫైర్

**ఖమ్మంలో 12 ఏళ్ల బాలికపై లైంగిక దాడి, భవనంపై నుంచి తోసివేత ఘటన**

**తీవ్ర గాయాలతో హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాధితురాలు**

**నిందితుడు గౌస్‌ను పోక్సో చట్టం కింద అరెస్ట్ చేసిన పోలీసులు**

**బాధితురాలిని పరామర్శించిన హరీశ్**



తెలంగాణలోని ఖమ్మం పట్టణంలో 12 ఏళ్ల బాలికపై జరిగిన అమానుష దాడి రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. బాలికపై లైంగిక దాడికి యత్నించి, ఆమెను ఒక అపార్ట్‌మెంట్ మూడో అంతస్తు నుంచి కిందకు తోసేసిన ఈ ఘటనపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ ప్రమాదంలో వెన్నెముక, పక్కటెముకలు, చేతులకు తీవ్ర గాయాలైన బాధితురాలు ప్రస్తుతం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. వివరాల్లోకి వెళితే.. జూన్ 6న ఖమ్మంలోని రాపర్తి నగర్‌లో ఈ దారుణం చోటుచేసుకుంది. అదే అపార్ట్‌మెంట్‌లో కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న మహమ్మద్ గౌస్, వాచ్‌మెన్ కుమార్తె అయిన సదరు బాలికను పైఅంతస్తులోకి తీసుకెళ్లి లైంగిక దాడికి యత్నించాడు. బాలిక ప్రతిఘటిస్తూ కేకలు వేయడంతో, నిందితుడు ఆమెను భవనం పైనుంచి కిందకు తోసేశాడు. మొదట ఇది ప్రమాదవశాత్తు జరిగిన ఘటనగా భావించిన కుటుంబ సభ్యులు, బాలిక స్పృహలోకి వచ్చిన తర్వాత అసలు విషయం చెప్పడంతో దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ ఘటనపై ఖమ్మం పోలీసులు పోక్సో (గూాజూా) చట్టం కింద కేసు నమోదు చేసి, 24 గంటల్లోనే నిందితుడిని అరెస్ట్ చేశారు. ప్రస్తుతం బాలిక ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఆమె ఆహారం తీసుకుంటోందని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాహుల్ దేవరాజ్ వెల్లడించారు.

**ప్రభుత్వంపై బీఆర్ఎస్ విమర్శలు**

గురువారం నిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాలికను బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి టి. హరీశ్ రావు పరామర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, కాంగ్రెస్ పాలనలో ప్రతిరోజూ 5 నుంచి 6 పోక్సో కేసులు నమోదవుతున్నాయని ఆయన ఆరోపించారు. బాధితురాలికి ప్రభుత్వం తక్షణమే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, మెరుగైన వైద్యాన్ని పూర్తిగా ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. నిమ్స్‌లో మందులు ఉచితంగా లభించడం లేదని, పేద కుటుంబానికి చెందిన బాధితులు వాటిని బయట కొనాల్సి వస్తోందని ఆయన విమర్శించారు.



# యాక్టివ్ పాలిటిక్స్‌కు మల్లారెడ్డి దూరం?

బీఆర్ఎస్ అధిష్ఠానం అసంతృప్తితో ఉన్నట్లు తెలిసింది. టిఆర్ఎస్ లో ఉంటూనే కాంగ్రెస్ బిజెపి నేతలను కలిశారు. వార్షికోత్సవానికి హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఇంజనీరింగ్ కాలేజీలో జరిగే కార్యక్రమానికి హాజరుకావాలని ప్రధాని మోడీని వేసి ఆహ్వానించారు.పార్టీకి సమాచారం లేకుండా కలవడంపై అధిష్టా నం గుర్రుగా ఉంది. బి ఆర్ ఎస్ లెజిస్లేటివ్ పార్టీ సమావేశం లో ఈ విషయమై కెసిఆర్ మల్లారెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. పార్టీకి సమాచారం ఇవ్వకుండా సీఎంను కలవడంతో బిఆర్ఎస్కు చెందిన ముఖ్య నాయకులు వివాహ వార్షికోత్సవానికి గైరహాజరయ్యారు. కాంగ్రెస్కు చెందిన డిప్యూటీ సీఎం, పలువురు మంత్రులు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ విషయమే అప్పట్లో పెద్ద చర్చ జరిగింది. మల్లారెడ్డి నిర్ణయం వ్యూహాత్మకమా లేక నిజంగానే పోటీ చేయరా అనేది చర్చనీ అంశమైంది. వాస్తవానికి మల్లారెడ్డి పూర్తి ఆరోగ్యంగా ఉన్నారు. ఇంకో టర్మ్ పోటీ చేయగలరు. ఎందుకు ఈ నిర్ణయం తీసుకున్నారో అనుచరులకు అర్థం కా వడం లేదు. ఆరు నెలల క్రితం తాను పోటీ చేయను అని అ న్నారు. ఆ తర్వాత మళ్లీ నేను అలా అనలేదు అంటూ మాట మార్చారు. ఇప్పుడు కూడా మాట మార్చేస్తారా? నిజంగానే పోటీకి దూరంగా ఉంటారో వేచి చూడాల్సిందే!

## రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు: మంత్రి పొంగులేటి

ప్రణాళిక లేకుండా మండలాల పునర్విభజన చేసిందని విమర్శించిన మంత్రి, తాము కొత్త మండలాలకు అవసరమైన పోస్టులను భర్తీ చేసి పరిపాలనను బలోపేతం చేశామని వివరించారు. అలాగే, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు

## TRS పేరుపై వందల అభ్యంతరాలు



బలంగా నాటుకుపోయి ఉందని బీఆర్ఎస్ నేతలు గుర్తు చేస్తున్నారు. కేవలం మూడేళ్ల క్రితమే తాము జాతీయ రాజకీయాల కోసం టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చినప్పటికీ.. ఇప్పుడు హఠాత్తుగా అదే పేరును వేరే కొత్త శక్తులకు కేటాయిస్తే భవిష్యత్తు ఎన్నికల్లో ఓటర్లు తీవ్రంగా గందరగోళానికి గురయ్యే ప్రమాదం ఉందని, తద్వారా తమ పొలిటికల్ మైలేజ్ దెబ్బతింటుందని గులాబీ దళం గట్టిగా వాదిస్తోంది. ఈసీ నిబంధనల ప్రకారం కూడా రిజిస్టర్డ్ పార్టీల పేర్లను పోలిన గుర్తులను, పేర్లను కొత్త పార్టీలకు ఇవ్వకూడదనే నిబంధనను వారు గుర్తు చేస్తున్నారు.ఇప్పుడు కేంద్ర ఎన్నికల సంఘం తీసుకోబోయే నిర్ణయం కవిత రాజకీయ భవిష్యత్తును శాసించనుంది. సాధారణంగా ఒకే రకమైన ఉచ్చారణ , ఒకే విధమైన అక్షరాలు ఉండి, ఓటర్లను అయోమయానికి గురిచేసేలా ఉంటే ఈసీ ఆ పేర్లను నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తుంది. ఒకవేళ ఈసీ గనుక ఈ 700కు పైగా వచ్చిన అభ్యంతరాలను, ముఖ్యంగా బీఆర్ఎస్ వాదనను పరిగణనలోకి తీసుకుని ౧=ూ అనే అబ్రివియేషన్‌ను తిరస్కరిస్తే.. కవిత మళ్లీ మొదటికొచ్చి తన పార్టీ పేరును, లోగోను పూర్తిగా మార్చుకోవాల్సి వస్తుంది. ప్రస్తుతం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయం వేదికగా కవిత టీఆర్ఎస్ ఈజ్ బ్యాక్ అంటూ క్యాడర్‌లో జోష్ నింపేందుకు, రాష్ట్రవ్యాప్త జెండా పండుగలకు సిద్ధమవుతున్న తరుణంలో ఈ అభ్యంతరాల పర్వం ఆమెకు పెద్ద రాజకీయ అగ్నిపరీక్షగా మారింది.

### బండికి బ్రేకులు..



ఆకర్షించగలిగారన్నది వాళ్ల మాట. ఆ తర్వాత జరిగిన వరంగల్ మున్సిపల్ ఎన్నికల్లో కూడా బీజేపీ మంచి పెర్ఫార్మెన్స్ చూపించింది. అది కూడా బండి సంజయ్ వల్లనే అనే మాట పార్టీలో ఉంది. మళ్ళీ ఇప్పుడు ఈ రెండు ప్రాంతాల్లో మున్సిపల్ ఎన్నికలు రాబోతున్నాయి. దీంతో బండి సంజయ్ రోల్ ఏంటన్న చర్చ మొదలైంది. ఆ మధ్య జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ కార్పొరేషన్‌ను గెల్చుకుంది బీజేపీ. నెక్స్ట్ మా టార్గెట్ జీహెచ్ఎంసీ అని అప్పుడే అన్నారు బండి సంజయ్. కానీ... ఇప్పుడు మాత్రం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆయన ప్రచారంపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.గత ఎన్నికల టైమ్‌లో బండి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు కాబట్టి... అంతటా తిరిగే అవకాశం ఉండేది. కానీ... ఇప్పుడు ఆ ఛాన్స్‌లేదు. పైగా గ్రేటర్ పరిధిలో బీజేపీకి నలుగురు ఎంపీలు ఉన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రఘునందన్ రావు ఈ పరిధిలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ లెక్కలన్నిటినీ చూసుకుంటే....ఈసారి బండి సంజయ్ ఇక్కడ ప్రచారం చేయకపోవచ్చన్న అంచనాలున్నాయి. అలాగే ఇక్కడి నేతలు కొందరికి, ఆయనకు మధ్య గ్యాప్ కూడా ఉందని చెప్పుకుంటున్నారు. ఇలాంటి రకరకాల కారణాలతో బండి సంజయ్ కూడా వ్యక్తిగతంగా గ్రేటర్‌లో ప్రచారంపై ఆసక్తిగా లేరని తెలుస్తోంది. అయితే హైదరాబాద్‌ని వదిలేసినా వరంగల్‌లో ప్రచారం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు సమాచారం. పార్టీ పెద్దలకు కూడా ఇదే విషయం చెప్పినట్టు తెలిసింది. వరంగల్ ఇన్చార్జ్‌గా తీసుకొని పని చేస్తే తృప్తి అయినా ఉంటుందని కేంద్ర మంత్రి భావిస్తున్నట్టు సమాచారం. దీంతో పార్టీ పెద్దలు ఆయనకు ఎక్కడ బాధ్యతలు అప్పగిస్తారోనని ఆసక్తిగా చూస్తోంది కేడర్.

## ఆంధ్రప్రదేశ్‌లో కూడా కాక్రోచ్‌లు రోడ్లపైకి వస్తాయి

దించడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. జరిగిన తప్పులను సరిదిద్దుకోవాలని జగన్ వార్నింగ్ ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో తాము సాధించిన రికార్డులను ఈ సందర్భంగా జగన్ గుర్తు చేశారు. 2019 మే 30న తాను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన కేవలం 50 రోజుల్లోనే జీవో ఇచ్చి, రికార్డు స్థాయిలో ఉద్యోగాల భర్తీ చేపట్టామని వివరించారు. దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఒకే నోటిఫికేషన్ ద్వారా గ్రామ, వార్డు సచివాలయాల్లో 1.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను కేవలం నాలుగు నెలల వ్యవధిలోనే భర్తీ చేసి చూపించామని స్పష్టం చేశారు. ఆనాడు 2,800 సెంటర్లలో దాదాపు 19 లక్షల మంది అభ్యర్థులు పరీక్షలు రాసినా.. ఎక్కడా ఒక్క చిన్న తప్పు లేదా లీకేజీ కూడా జరగలేదని, అదీ తమ ప్రభుత్వ చిత్తశుద్ధి అని గర్వంగా చెప్పారు.చంద్రబాబు అధికారంలోకి రాగానే 'ఐదు తొలి సంతకాలు' అంటూ నానా హంగామా, ఆర్భాటం చేశారని, కానీ అవన్నీ పెద్ద మోసాలని జగన్ విమర్శించారు. అందులో మెగా డీఎస్సీ సంతకం కూడా ఒకటన్నారు. నిజానికి తమ ప్రభుత్వ హయాంలోనే 6,100 పోస్టులతో నోటిఫికేషన్ ఇస్తే.. దానిని చంద్రబాబు ప్రభుత్వం కావాలనే రద్దు చేసి, రిక్రూట్‌మెంట్‌ను ఆలస్యం చేసిందని ఆరోపించారు. పాత పోస్టులను కలిపి ఇప్పుడు ఇస్తున్న 16 వేల పోస్టులకే 'మెగా' అనే కలరింగ్ ఇస్తూ.. లోపల మాత్రం అక్రమాలకు తెరలేపారని దుయ్యబట్టారు. ఎవరికి వారుగా సెల్ఫ్ సర్టిఫికెట్లు ఇచ్చుకుంటే సరిపోదని, పారదర్శకమైన సుపరిపాలన అంటే ఏంటో తమ ఐదేళ్ల పాలనలో ప్రజలు చూశారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధితులను పరామర్శించిన ఉదంతాన్ని కూడా జగన్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. బాధితులను పరామర్శించే విషయంలో కూటమి నేతలు అత్యంత దారుణంగా ప్రవర్తించారని విమర్శించారు. సమస్యలు చెప్పడానికి వచ్చిన కార్మికులను చూసి "మీ కుటుంబ సభ్యులు చనిపోలేదు కదా.. మీకెందుకు?" అని మంత్రి లోకేష్ అగౌరవంగా మాట్లాడటం, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తనకు అవగాహన లేదంటూ వెళ్ళిపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు, అలాగే డీఎస్సీ అభ్యర్థుల హక్కుల కోసం వైఎస్సార్‌సీపీ క్షేత్రస్థాయిలో పోరాడుతుందని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

### దడ పుట్టించిన తొలి వర్షం..

విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలగడం సమస్య తీవ్రతను మరింత పెంచిందినగరంలో తలెత్తిన ఈ ట్రాఫిక్ గందరగోళాన్ని చక్కదిద్దడానికి హైదరాబాద్, సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తక్షణమే రంగంలోకి దిగారు. జీహెచ్ఎంసీ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సిబ్బందితో కలిసి రోడ్లపై నిలిచిన నీటిని తొలగించే పనులను ముమ్మరం చేశారు. వాహనదారులకు సోషల్ మీడియా ద్వారా నిరంతరం అలర్ట్‌లు జారీ చేశారు. నీరు నిలిచిన ప్రాంతాల్లో ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని, వీలైతే ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని అధికారులు సూచించారు. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ శాఖ నగరవాసులకు కొన్ని కీలక సూచనలు చేసింది. వర్షం పడుతున్న సమయంలో రోడ్లపై ప్రయాణించేటప్పుడు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. రోడ్లు జారే ప్రమాదం ఉన్నందున వాహనాల వేగాన్ని తగ్గించి, ముందు వెళ్లే వాహనానికి తగినంత దూరం పాటించాలి. ముఖ్యంగా బైక్ నడిపేవారు ఓవర్ టేక్‌లు చేయవద్దని, భారీ ఈదురుగాలులు వీస్తున్నందున చెట్ల కింద, పాత గోడల పక్కన వాహనాలను ఆపకూడదు అని హెచ్చరించారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రాకూడదని, రాబోయే రోజుల్లో రుతుపవనాలు మరింత బలపడనున్నందున ఎప్పటికప్పుడు వాతావరణ హెచ్చరికలను గమనిస్తూ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని స్పష్టం చేశారు.

# తుర్క చెరువును అభివృద్ధిపరిచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేస్తాం..

## బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



కుత్బుల్లాపూర్ జూన్ 11(వాయిస్ టుడే ): సిఎంసి నిజాంపేట్ మున్సిపల్ సర్కిల్ పరిధి బండారి లేఅవుట్, తుర్క చెరువు ప్రాంతాలలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రజా సమస్యలపై అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు లో ప్రెజర్ తో నీటి సరఫరా, లైబ్రరీ పైకప్పు లీకేజీ, ఒంటరి మహిళలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు, నూతన రేషన్ కార్డులు, పెన్షన్లు, ఎస్ఎన్డిపి పనుల వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో వర్షం వచ్చిన ప్రతిసారి బండారి లేఔట్ లోని ప్రజలు వరద నీటి సమస్యతో భయాందోళనకు గురయ్యేవారని గత 12 ఏళ్ల కాలంలో ఎస్ఎన్డిపి పనుల ద్వారా వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. బండారి లేఔట్ లోని లైబ్రరీ పైకప్పు లీకేజీ సమస్య పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించి పైకప్పు లీకేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయింప చేయడంతో పాటు పెన్షన్లను, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి రేషన్ కార్డులను ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు.

గతంలో ఎస్ ఎన్ డి పి పనుల ద్వారా బండారి లేఔట్ లో వరద మంపు తీవ్రతను తగ్గించామని, రానున్న రోజుల్లో కూడా ఎస్ ఎన్ డి పి ఫేస్ -2 పనులను త్వరితగతిన పూర్తి చేసి వరద ముంపు సమస్యకు శాశ్వతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇరిగేషన్ అధికారులతో కలసి తుర్క చెరువును సందర్శించిన ఎమ్మెల్యే చెరువులో మురుగునీరు కలవకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మురుగునీటిని బయటకు పంపించి వాకింగ్ ట్రాక్, పిల్లల కోసం ఆట సామాగ్రి తో పాటు చెరువును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సాబేర్ అలీ, ఇరిగేషన్ డీఈ నాయక్, ఈఈ సురేష్ బాబు, వాటర్ వర్క్స్ మేనేజర్ సౌమ్య, ఏఈ రవీంద్ర నాయక్, ఇంజనీరింగ్ ఏఈ ప్రవీణ్, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ జ్యోతి నరసింహారెడ్డి, చందు ముదిరాజ్, బాలాజీ నాయక్, గాజుల సుజాత, సంక్షేమ సంఘం అధ్యక్షులు నరసింహారెడ్డి, డివిజన్ అధ్యక్షులు నరసింహారాజు, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రవి, పద్మావతి, లక్ష్మీ కుమారి, భారతి, శ్రీదేవి, మాన్య తదితరులు పాల్గొన్నారు.



## తమ కాలనీ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### ఎంపి ఈటెలకు వినతిపత్రం

నాగారం, జూన్ 11:-(వాయిస్ టుడే): శ్రీ రామలింగేశ్వర కాలనీ ( సర్వేనెంబర్ 210 ) వాసులు నూతనంగా ఏర్పాటు చేసుకున్నటువంటి శ్రీరామలింగేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గురువారం మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం సభ్యులు ఈటెల రాజేందర్ ని కలిసి కాలనీలో మౌలిక సదుపాయాలను కల్పించాల్సిందిగా వినతి పత్రం అందజేసారు. ఈ యొక్క కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు పి ఆంజనేయులు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి టి మోహన్ బాబు, ఆర్థిక కార్యదర్శి మోహన్ రెడ్డి, డాక్టర్ ఋషి, గణేష్ చారి, రమేష్, బాలరాజు, లక్ష్మారెడ్డి బిజెపి నాయకులు నల్ల వెంకటరెడ్డి, సత్యనారాయణ, మహేశ్వర్ ముదిరాజ్, పిన్నింటి లక్ష్మారెడ్డి మొదలగు నాయకులు పాల్గొన్నారు. సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ఎంపీ ఈటెల రాజేందర్ కి వారు ధన్యవాదాలు తెలిపారు.




## బాగ్ అంబర్పేట్‌లో ఘనంగా బిఆర్ఎస్ నాయకులు సురేష్ గుప్తా జన్మదిన వేడుకలు

హైదరాబాద్ ; జూన్ 11;( వాయిస్ టూ డే) బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కోడూరి సురేష్ గుప్తా 50 వ జన్మదిన గోల్డెన్ జూబ్లీ వేడుకలు తన నివాసంలో ఘనంగా నిర్వహించారు .సురేష్ పుట్టినరోజు సందర్భంగా జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. సురేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన అభిమానులు,బంధుమిత్రులు శ్రేయోభిలాషులు స్నేహితులు బస్తీ వాసులు ఆయనను కలిసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సురేష్ గుప్తా ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వారు ఆశీర్వదించారు.

## హేమాద్రి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి



నాగారం, జూన్ 11:-(వాయిస్ టుడే) రాంపల్లి దాయరా అంజిరెడ్డి ఆహ్వానం మేరకు మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి హేమాద్రి వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని గురువారం సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వేదపండితులు మాజీ ఎంపీ రంజిత్ రెడ్డితో పాటు హాజరైన నాయకులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కందాడి హనుమంతరెడ్డి, నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, గోదుమకుంట మాజీ ఎంపీటీసీ మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్, మాజీ సర్పంచులు వెలుపుల శ్రీనివాస్, గురుగుల ఆండాలు మల్లేశ్, రాంపల్లి మాజీ ఉపసర్పంచ్ మైపాల్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, గోక బాలస్వామి, కందాడి శివరాం రెడ్డి, చీర శేఖర్ గారు, పంగ సంతోష్, పొట్ట పరమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని నాయకులు ఆకాంక్షించారు.



## వెంకులోని గుట్టలో వైభవంగా ఆధ్యాత్మిక వేడుకలు

నాగారం, జూన్ 11:-(వాయిస్ టుడే)కీసర మండలం వెంకులోని గుట్ట హెదమాద్రి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో కమలా ఏకాదశి సందర్భంగా గురువారం శ్రీ సరస్వతి, శ్రీ హైగ్రీవ స్వామి మూల మంత్ర హోమం ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ హోమంలో మాజీ ఎంపి రంజిత్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా అర్చకులు అతిధులకు తీర్ధప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేసారు.

## పాఠశాల విద్యలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి : ఎబివిపి





నాచారం (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో పాఠశాల విద్యలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎబివిపి డిమాండ్ చేస్తుంది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దాదాపు 12 సంవత్సరాలు కావస్తున్న రాష్ట్రాన్ని రెండు రాజకీయ పార్టీలు పాలించిన పాఠశాల విద్య పరిస్థితి మాత్రం అగమ్యగోచరంగా మారింది .రేషనలైజేషన్ పేరు మీద దాదాపు 9000 ప్రభుత్వ స్కూళ్లను మూసేసింది రాష్ట్ర ప్రభుత్వం.రాష్ట్రంలో వేల కొద్ది ప్రభుత్వ పాఠశాలలు నేడు ఏకోపాధ్యాయ పాఠశాలలు గా నడుస్తున్నాయి .ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతులు లేక పేద విద్యార్థులు సైతం ప్రభుత్వ పాఠశాలల వైపు కన్నెత్తి చూడటం లేదు .కనీసం మరుగుదొడ్లు లేక బాలికలు చీరలను అడ్డుగా పెట్టుకొనే పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది . కొత్త విద్య సంవత్సరం కొన్ని రోజుల్లోనే ప్రారంభం కానుంది అయిన ఇప్పటి వరకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫార్మ్స్ ,పుస్తకాలు అందలేదు అంటే ప్రభుత్వానికి పేద విద్యార్థుల పట్ల ఎంత చిత్త శుద్ధి ఉందో అర్థం అవుతుంది.ప్రభుత్వ బడుల్లో పర్యవేక్షణ కరువై మైనర్ లు సైతం డ్రగ్స్ కు బానిసలు అవుతున్న సంఘటనలు రాష్ట్రంలో మనం చూస్తున్నాం . ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు లేక ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకుందాం అంటే ఫీజుల మోత .ఫీజుల నియంత్రణ లేని కారణంగా హైదరాబాద్ మహానగరంలో నర్సరీ పిల్లలకు 3 నుండి 4 లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారు . నిబంధనలకు విరుద్ధంగా సంవత్సరానికి 30% ఫీజులు పెంచి తల్లి తండ్రుల నడ్డి విరుస్తున్నారు .కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ఇంటర్నేషనల్ స్కూల్స్ పేరు మీద దోపిడి చేస్తున్నాయి .ఇంత తతంగం జరుగుతున్న ఐజూా లు మరియు స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులు మొద్దు నిద్ర విడటం లేదు .పూర్తి స్థాయిలో అన్ని మండలాలకు ఎీజూా లు లేక ఇంచార్జి ఎీజూా లను పెట్టిన కారణంగా పాఠశాల విద్య కుంటు పడింది .కస్తూర్బా గాంధీ,గురుకుల పాఠశాలల ఎటువంటి అనుమతులు లేని మరియు కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న అద్దె భవనాల్లో నడుస్తున్నాయి అనేక చోట్ల విద్యార్థులు పాము కాటుకు గురయ్యారు .కొన్ని చోట్ల భవనం పెచ్చులు ఉడిపడి విద్యార్థుల తలలు పగులుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి పట్టింపు లేదు .పాఠశాల విద్యలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి ABVP డిమాండ్ చేస్తుంది .లేని పక్షంలో ఎబివిపి పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుదుతుందాని హెచ్చరిస్తున్నాం.



## వైభవంగా ఆంజనేయస్వామి కుంభాభిషేక మహోత్సవం

సికింద్రాబాద్, జూన్ 11(వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లోని వీసీ లాడ్జ్ ప్రాంగణంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో గురువారం కుంభాభిషేక మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఇటీవల ఆలయంలో జరిగిన అగ్నిప్రమాదం అనంతరం దేవస్థాన శుద్ధి, పునఃప్రతిష్ఠ కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక శాంతి పూజలు, హోమాలు నిర్వహించి కుంభాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుల ప్రభుత్వ సభ్యుడు మోతే శోభన్ రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వారు తెలిపారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గణపతి పూజ, గణపతి హోమం, పుణ్యాహవాచనం, మండపారాధన, సుదర్శన హోమం, మృత్యుంజయ హోమం, నవగ్రహ శాంతి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు టి.చిన్న, బి.ప్రభాకర్, అరుణ్, సుమన్, యోగేష్, ప్రవీణ్, రాకేష్, సుభాష్,వేద పండితులు, ఉస్మానియా యూనివర్సిటీ పరిసర ప్రాంతాల భక్తులు, సామాజిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు.



## టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొ న్నకొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జోన్ 11( వాయిస్ టుడే ) కుత్బుల్లపూర్ నియోజకవర్గం టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ జూన్ 11(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా మల్లంపేట్ గ్రామ వీరాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన కమిటీ ప్రెసిడెంట్ ఎంబరీ ఆంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ మాదాస్ నవీన్, జనరల్ సెక్రెటరీ మాదాస్ నర్సింగరావు, జాయింట్ సెక్రెటరీ కుంట్ల నందు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు షామీర్పేట్ హనుమంతరావు, చింతకుంట్ల దేవేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## కాచి కులస్థుల సంక్షేమానికి కృషి: వి. హనుమంతరావు

హైదరాబాద్ : జూన్ 11;( వాయిస్ టూ డే): రాష్ట్రంలోని కాచి కులస్థుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు తెలిపారు. వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. గురువారం అంబర్పేటలోని నివాసం వద్ద కాచి సంఘం అధ్యక్షుడు బల్వీర్సింగ్ నేతృత్వంలో ప్రతినిధి బృందం తమ సమస్యలపై వినతిపత్రాన్ని అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. బీసీలలో ఉన్న కాచి కులం పేరుతో ఇతరులు కుల ధ్రువీకరణ పత్రాలను తీసుకోకుండా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ఉపాధ్యక్షులు ప్రవీణ్సింగ్, తుల్జారామ్సింగ్, ధురందర్ సింగ్, ప్రధాన కార్యదర్శి చందన్సింగ్, సంయుక్త కార్యదర్శులు ప్రీతంసింగ్, అజిత్సింగ్, ఆకాశ్సింగ్, కోశాధికారి దినేశ్సింగ్, కార్యనిర్వాహక కార్యదర్శి జయదేవ సింగ్, సాంస్కృతిక కార్యదర్శి హరితిలక్సింగ్, సలహాదారులు పాల్గొన్నారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
శుక్రవారం 12 జూన్ 2026

## పరిశోధనలో శ్రేష్ఠతకు గీతం ప్రాధాన్యం

### మెంటరింగ్ ద్వారా పెంపొందించే వ్యూహాత్మక కార్యక్రమానికి శ్రీకారం

పటాన్చెరు (వాయిస్ టుడే): గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, తన ప్రాంగణాలన్నింటిలో పరిశోధన సామర్థ్యాలను బలోపేతం చేయడానికి, విద్యాపరమైన శ్రేష్ఠత సంస్కృతిని పెంపొందించడానికి ఉద్దేశించిన 'మెంటరింగ్ ద్వారా గీతం పరిశోధనలో శ్రేష్ఠత' అనే వ్యూహాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నిపుణుల మార్గదర్శకత్వం, విజ్ఞానాన్ని పంచుకునే సమావేశాల ద్వారా పరిశోధన నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్టు వ్యూహాత్మక కార్యక్రమాల డైరెక్టర్ డాక్టర్ మంజుల రావు గురువారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, గీతంలోని ఓరల్ పాథాలజీ, మైక్రోబయాలజీ విభాగానికి చెందిన డాక్టర్ హైందవి బల్లా 'వైద్య సాంకేతికత, బహుళ విభాగాల ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణ' అనే అంశంపై జూన్ 18న సాయంత్రం 6.00 గంటలకు ప్రారంభ ఆన్ లైన్ ఉపన్యాసం ఇస్తారని, దీనిని డాక్టర్ ధ్రుబ చౌదరి సమన్వయం చేస్తారని వెల్లడించారు.

ఈ ఉపన్యాసం, వైద్యం, దంతవైద్యం, బయోమెడికల్ ఇంజనీరింగ్, కృత్రిమ మేధస్సు, డిజిటల్ హెల్త్ టెక్నాలజీల కలయికను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, బహుళ విభాగాల ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణపై దృష్టి సారిస్తుందని తెలియజేశారు. అనువాద, ఆవిష్కరణ ఆధారిత ఆరోగ్య సంరక్షణ ప్రాజెక్టులకు అవసరమైన నైతిక ఆమోదాలు, క్లినికల్ ధ్రువీకరణ, నియంత్రణ మార్గాలు, డాక్యుమెంటేషన్, సమ్మతి అవసరాలతో సహా, వైద్యపరంగా సంబంధిత పరిశోధనను నిర్వహించడంలో ఇమిడి ఉన్న పరిపాలనా, నియంత్రణ ప్రక్రియలను ఈ చర్చలు వివరిస్తాయన్నారు. ఈ రంగంలోని ప్రముఖ నిపుణులు పంచుకునే అంతర్దృష్టుల నుంచి ప్రయోజనం పొందడానికి, ఈ సమావేశంలో పాల్గొనవలసిందిగా విశ్వవిద్యాలయం పరిశోధన అధ్యాపకులను, పోస్ట్ డాక్టోరల్ స్కాలర్లను, పీహెచ్.డీ. స్కాలర్లను, వర్ధమాన పరిశోధకులను ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు.

బయోమెటీరియల్స్, బయోఇంజనీరింగ్ పై పరిశోధనా ఆసక్తులు కలిగిన, శాన్ ఫ్రాన్సిస్కోలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయానికి చెందిన విశిష్ట పరిశోధకురాలు ప్రొఫెసర్ సునీతా హో మార్గదర్శనంలో, ఈ ఏడాది ప్రారంభంలో 'మెంటరింగ్ ద్వారా పరిశోధనలో శ్రేష్ఠత' అనే కార్యక్రమం రూపుదిద్దుకున్నట్టు వివరించారు. ప్రొఫెసర్ హో మే నెలలో గీతంను సందర్శించి, ఒక పరిశోధన, మెంటరింగ్ రిట్రీట్ ను నిర్వహించి, ఈ మెంటర్ షిప్ ఆధారిత పరిశోధన కార్యక్రమానికి పునాది వేసినట్టు తెలియజేశారు. గీతం ప్రాంగణాలన్నింటిలో సహకార, అంతర్-విషయ, ప్రభావవంతమైన పరిశోధనను ముందుకు తీసుకెళ్లడానికి విద్యా, పరిశోధన వర్గాల నుంచి చురుకైన భాగస్వామ్యం కోసం నిర్వాహకులు ఎదురు చూస్తున్నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 ఏళ్ల పుష్కరకాలాన్ని విజయవంతంగా పూర్తి సందర్భంగా వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు

నాచారం (వాయిస్ టుడే):భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశాభివృద్ధి, పేదల సంక్షేమం, సుశాసనం, జాతీయ భద్రత మరియు భారతదేశాన్ని ప్రపంచ వేదికపై మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో నిరంతరం కృషి చేస్తూ 12 ఏళ్ల పుష్కరకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఈ క్రమంలో మాజీ ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 4,398 రోజుల ప్రధానమంత్రి పదవీకాల రికార్డును అధిగమించి నేటితో 4,400 రోజుల చారిత్రాత్మక మైలురాయిని చేరుకున్న సందర్భంగా నాచారం డివిజన్ హెచ్ఎంటీ నగర్‌లోని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించాము. ఈ సందర్భంగా దేశం మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని, "వికసిత్ భారత్ -- 2047" లక్ష్యం సాకారం కావాలని, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీకి భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ఆయన ఆయురారోగ్యాలతో దేశసేవలో మరింత కాలం కొనసాగాలని ప్రత్యేకంగా ప్రార్థనలు చేశాము. గత 12 సంవత్సరాలలో దేశంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ విప్లవం, మహిళా సాధికారత, రైతు సంక్షేమం, యువతకు అవకాశాల కల్పన, పేదల జీవన ప్రమాణాల మెరుగుదల వంటి అనేక రంగాల్లో కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలను ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేశారు. ప్రపంచ దేశాల మధ్య భారతదేశ ప్రతిష్ఠను మరింత పెంచడంలో ప్రధానమంత్రి మోదీ నాయకత్వం కీలక పాత్ర పోషించిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు , ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రవి నాయక్ పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, దేశాన్ని అభివృద్ధి చెందిన భారతంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రధానమంత్రి మోదీ చేపడుతున్న కార్యక్రమాలు ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొమ్మగల్లా నవీన్ కుమార్, అనిత పద్మారెడ్డి, వై. సత్యనారాయణ, ప్రకాష్,బెక్కరి రవీంద్రారెడ్డి, మోహన్ రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, పాదం వెంకటేష్, ఉదయ్ కిరణ్ రెడ్డి, వరలక్ష్మి తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



## రహిమత్‌నగర్ డివిజన్ హెచ్‌ఎఫ్ నగర్ బస్తీ నూతన కమిటీ ఏర్పాటు

జూబ్లీహిల్స్, జూన్ 11 (వాయిస్ టుడే): రహిమత్‌నగర్ డివిజన్ పరిధిలోని హెచ్‌ఎఫ్ నగర్ నగర్ బస్తీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన జహూర్ పాషా, వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్‌తో పాటు నూతన కార్యవర్గ సభ్యులను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ, బస్తీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలులో నూతన కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. నూతన బాధ్యతలు చేపట్టిన అధ్యక్షుడు జహూర్ పాషా, వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్‌తో పాటు కార్యవర్గ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి పదవీకాలం విజయవంతంగా కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

# లక్ష ఉద్యోగాల హామీ ఏమైంది సీఎం రేవంత్ గారూ: ఏఐవైఎఫ్

**ఖాళీ పోస్టులు ప్రభుత్వంలో...**
**నిరాశ నిరుద్యోగ యువతలో**

**ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతం అంటే పాఠశాలలను మూసివేయడమా..?**

**ఉద్యోగ ఖాళీలపై శ్వేతపత్రం విడుదల చేయాలి**
**శాశ్వత నియామకాలు చేపట్టాలి**

**ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మేడ్చల్ కలెక్టరేట్ ముందు ధర్నా, పోలీసులతో వాగ్వాదం, అరెస్ట్, శామీర్ పేట్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు**

**అనంతరం సొంత పోచీకత్తుపై అరెస్ట్ చేసిన నేతలను విడుదల చేశారు**

**కల్లూరు ధర్మేంద్ర**
**ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**




నాగారం, జూన్ 11:-(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుండగా, ప్రభుత్వం మాత్రం హామీలు, ప్రకటనలతో కాలయాపన చేస్తోందని, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయకుండా ప్రభుత్వ విద్యాసంస్థల మూసివేత సరికాదని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర తీవ్రంగా విమర్శించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఛలో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ పేరుతో గురువారం నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ లు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మరియు అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, ఇప్పటికీ రాష్ట్రంలోని వివిధ శాఖల్లో ఉన్న భారీ ఖాళీలను పూర్తిస్థాయిలో భర్తీ చేయడంలో విఫలమైందన్నారు . యువతకు ఉద్యోగాలపై ఆశలు చూపించి, ఇప్పుడు నియామకాల విషయంలో స్పష్టమైన కార్యాచరణ లేకపోవడం ఆందోళన కలిగించే విషయమని వారు విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని అనేక శాఖల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు . పోలీస్ శాఖలో సుమారు 12,000 పోస్టులు, వైద్య ఆరోగ్య శాఖలో 10,000కు పైగా పోస్టులు, గ్రామ పాలన మరియు రెవెన్యూ శాఖలో 10,954 గ్రామ పాలన అధికారి పోస్టులు, మహిళా శిశు సంక్షేమ శాఖలో 14,236 అంగన్‌వాడీ టీచర్ మరియు హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే ఇంజనీరింగ్ శాఖల్లో (రోడ్లు భవనాల, ఇరిగేషన్, పంచాయతీరాజ్) 2,500--3,000 పోస్టులు, టిఎస్ఆర్టిసి లో 3,038 పోస్టులు, దేవాదాయ శాఖలో 190 ఈవో పోస్టులు, వ్యవసాయ శాఖలో సుమారు 148 పోస్టులు, అటవీ శాఖలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ తదితర పోస్టులు, సచివాలయం, ఆర్థిక, న్యాయ మరియు ఇతర శాఖల్లో 7,000--8,000 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు వివిధ నివేదికలు సూచిస్తున్నాయన్నారు. ఇటీవల టీజీపీస్సీసీ (తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్) ద్వారా కొన్ని నియామక నోటిఫికేషన్లు విడుదల కావడం స్వాగతించదగిన విషయమే అయినప్పటికీ, అవి రాష్ట్రంలోని మొత్తం ఖాళీలతో పోలిస్తే చాలా స్వల్పమని వారు దుయ్యాబట్టారు. అటవీ శాఖలో 1,393 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పోస్టులు, రోడ్లు-భవనాల శాఖ మరియు కాలుష్య నియంత్రణ మండలిలో 290 ఇంజనీరింగ్ పోస్టులు, విద్యా శాఖలతో 24 డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్లు వెలువడ్డాయని, ప్రభుత్వం శాఖల వారీగా మొత్తం మంజూరైన పోస్టులు, ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగుల సంఖ్య, ఖాళీ పోస్టుల వివరాలను ప్రజలకు వెల్లడించకుండా వాస్తవాలను దాచిపెడుతోందనే అనుమానం కలుగుతోందన్నారు. అందుకే రాష్ట్రంలోని అన్ని శాఖలపై సమగ్ర శ్వేతపత్రం విడుదల చేయాలని ఏఐవైఎఫ్ డిమాండ్ చేస్తోందన్నారు . ప్రభుత్వ విద్యారంగం కూడా తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల లేమి, నిధుల కొరత కారణంగా ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలహీనపడుతుండగా, ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల పేరిట విద్యార్థులు, తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నాయన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సరికావని, 27వేలకు పైగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలను 4,000 సమీకృత పాఠశాలలుగా మార్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, గ్రామీణ, గిరిజన, మారుమూల ప్రాంతాల విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంకోవైపు 8వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్ మెంట్, ఉపకార వేతనాల బకాయిలు నెలల తరబడి పెండింగ్‌లో ఉండటంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విద్య హక్కు అయినప్పటికీ, విద్యార్థులు అప్పులు చేసి చదువుకునే పరిస్థితిని ప్రభుత్వాలు సృష్టిస్తున్నాయన్నారు.

ఉద్యోగాల భర్తీకి బదులుగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాలను ప్రోత్సహించడం యువత భవిష్యత్తుతో చెలగాటమాడటమేనని, ఖాళీ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయకుండా కాంట్రాక్టు విధానాలతో నెట్టుకొస్తే ప్రజా సేవల నాణ్యత దెబ్బతింటుందని వారు అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి యువత, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతమైన ఉద్యమాలు చేపట్టడం తప్ప మరో మార్గం ఉండదని వారు హెచ్చరించారు. ఈ ధర్నాలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, గిరిబాబు, శివకుమార్, వికాస్ రెడ్డి, ప్రీతం, సుదర్శన్, భరత్, నర్సింహా, మధు, చందు, శ్రీకాంత్, మురళి, ఇస్మాయిల్, ఫరుక్ లతో పాటు 50మంది యువత,నిరుద్యోగులు పాల్గొన్నారు. అనంతరం, అరెస్ట్ కాబడిన నేతలను సీపీఐ శామీర్ పేట్ మండల కార్యదర్శి డీజీ. నరేంద్ర ప్రసాద్ పరామర్శించి, సంఘీభావం తెలిపారు.

## వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు (వాయిస్ టుడే): పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ యార్డును ఈరోజు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, వైస్ చైర్మన్ మదాస్ రాజశేఖర్ మరియు కమిటీ సభ్యులు,బీఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించి జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. రూ. 20.46 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 172 నూతన దుకాణాల సముదాయం పనుల పురోగతిని పరిశీలించి, నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పటాన్చెరు ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో మార్కెట్ యార్డును ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని మేకల మండి, చేపల మార్కెట్ ఏర్పాటుతో పాటు ఆధునిక స్లాటర్ హౌస్, ఎస్‌టీపీ ప్లాంట్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మార్కెట్ ప్రాంగణంలో పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టి రైతులు, వ్యాపారులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ డీఈ రవీంద్ర మార్కెట్ కార్యదర్శి సునీల్, శ్రీధర్ చారి, వంగరి అశోక్, చందు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కండర క్షీణిత తీవ్ర వైకల్య దివ్యాంగులకు నిత్యావసర వస్తువుల పంపిణీ



పటాన్చెరు (వాయిస్ టుడే): కండర క్షిణత వ్యాధు బాధితుల సంఘం ఆధ్వర్యంలో ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రామలయం ఆవరణలో ప్రవాస భారతీయులు రాంమోహన్, సంధ్యా ప్రసాద్ బృందం 35 మంది కండర క్షీణిత తీవ్ర వైకల్య దివ్యాంగులకు ఒక్కొక్కరికి మూడువేల విలువ గల ఒక నెలకు సరిపడ 25 కిలోల బియ్యం, కందిపప్పు, మంచి నూనె, చెక్కెర, చాయ్ పత్తి, కారం, పసుపు, చింతపండు, ఉప్మా రవ్వ, మినపప్పు, తదితర నిత్యావసర వస్తువుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాంమోహన్ మాట్లాడుతూ రవికుమార్ తనలాంటి బాధితులకు దాతల సహకారంతో ఇలాంటి సేవలు చేయడం చాలా గొప్ప విషయం అన్నారు.

సంధ్యా ప్రసాద్ మాట్లాడుతూ తమకున్న వికలత్వంతో బాధా పడుతూ నాలుగు గోడల మధ్య నలిగిపోయే వారికి రవికుమార్ ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల వాళ్ళకు ఎంతో అండాదండా లభిస్తుందన్నారు. టి యం డి ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడపతి రవికుమార్ మాట్లాడుతూ ప్రవాస భారతీయులు స్వాతి ద్వారా తెలుసుకొని మా సేవలను గుర్తించి వారికి తోచిన రీతిలో ముందుకు వచ్చి సహాయం చేయడం వల్ల నాకు ఆస్కార్ అవార్డు ఇచ్చినంత సంతోషంగా ఉందన్నారు. మా ప్రాంతానికి వచ్చి స్వయంగా సరుకులు పంపిణీ చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ,రాంమోహన్, సంధ్యాప్రసాద్, సీతాజ్యోతిర్బాల, కళ్యాణి, శివ, సామాజిక కార్యకర్త బాపూ వెంకన్న, వాలంటీర్లు మహేష్ కుమార్, సాయిలు, మహేందర్, సాజిద్, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలోనే ఆదర్శ మార్కెట్‌గా పటాన్చెరు వ్యవసాయ మార్కెట్

**అతి త్వరలో మేకల మండి,**
**చేపల మార్కెట్ నిర్మాణం..**

**త్వరితగతిన దుకాణాల**
**సముదాయాల నిర్మాణ పనులు..**

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



పటాన్చెరు (వాయిస్ టుడే): పటాన్చెరు ప్రాంత అభివృద్ధి, వ్యాపార విస్తరణ, మరియు ఉపాధి అవకాశాల పెంపు లక్ష్యంగా పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పర్యటించారు. యార్డు పరిధిలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పది సంవత్సరాల క్రితం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయ మార్కెట్ యార్డు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. నాటి నుండి నేటి వరకు మార్కెట్ అభివృద్ధికి దశలవారీగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని తెలిపారు. 20 కోట్ల 46 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 172 దుకాణాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. నిర్దేశించిన గడువుల్లోగా వీటిని పూర్తి చేసి లైసెన్స్ వ్యాపారస్తులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మేకల మండి, చేపల మార్కెట్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మేకల మండితో పాటు ఆధునిక స్లాటర్ హౌస్‌తో పాటు ఎస్‌టీపీ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. మార్కెట్‌లో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు. ప్రభుత్వ నిధులతో పాటు మార్కెట్ ఆదాయాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ దీర్ఘకాలిక మాస్టర్ ప్లాన్ అమలు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. వ్యాపారులు, స్థానిక ప్రజలు, రైతులు, ప్రజాప్రతినిధులు మరియు అధికారుల సహకారంతో మార్కెట్‌ను తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన, నంబర్ వన్ మార్కెట్‌గా అభివృద్ధి చేస్తామని చెప్పారు.

మేకల మండి ఏర్పాటు కోసం మార్కెట్ సమీపంలోని రైల్వే శాఖకు చెందిన 38 ఎకరాలను మార్కెట్ శాఖకు బదలాయించాలని గతంలో అప్పటి మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ద్వారా కేంద్రానికి విన్నవించడం జరిగిందని తెలిపారు. అతి త్వరలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి భూమి కేటాయింపు అంశం పైన చర్చించడం జరుగుతుందని తెలిపారు. మార్కెట్ ఆదాయం పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మార్కెటింగ్ విభాగం డిఈ రవీందర్, మార్కెట్ కార్యదర్శి సునీల్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ నగర్‌లో చెత్త సమస్యపై కమిషనర్ ఆకస్మిక తనిఖీ

## పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యంపై అధికారులకు హెచ్చరిక



కూకట్‌పల్లి, జూన్ 11 (వాయిస్ టుడే): నగరంలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలనే లక్ష్యంతో జీహెచ్‌ఎంసీ కమిషనర్, జోనల్ కమిషనర్‌తో కలిసి గురువారం ఆంజనేయ నగర్ ఎక్స్ రోడ్ వద్ద ఉన్న చెత్త పారవేతకు గురవుతున్న ప్రమాదకర ప్రదేశం (జీవీపీ)ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక ప్రజల నుంచి అందిన ఫిర్యాదుల నేపథ్యంలో ఈ తనిఖీ చేపట్టిన అధికారులు అక్కడి పరిస్థితులను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో చెత్త వేయడాన్ని అరికట్టేందుకు కాలనీ వాసులు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలు, హెచ్చరికలతో కూడిన ప్రజా ప్రకటనల వ్యవస్థను కమిషనర్ పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత కోసం స్థానికులు తీసుకుంటున్న చర్యలను అభినందిస్తూ, ప్రజల భాగస్వామ్యం ఉంటేనే నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనధికారికంగా చెత్త పారవేస్తున్న వ్యక్తులు, వాణిజ్య సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పారవేయడం వల్ల ప్రజారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అలాగే పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన సంబంధిత ఎస్‌ఎఫ్‌ఏ అధికారిపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, విధుల నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. అనంతరం ఆంజనేయ నగర్‌లోని విశాల్ మార్ట్ సమీపంలో ఉన్న మరో జీవీపీ ప్రాంతాన్ని పరిశీలించిన కమిషనర్, అక్కడ చెత్త పేరుకుపోవడానికి కారణాలను తెలుసుకున్నారు. ఖాళీ స్థలాన్ని కొందరు చెత్త పారవేత కేంద్రంగా మార్చుతున్నట్లు గుర్తించిన అధికారులు, భవిష్యత్తులో అలాంటి పరిస్థితులు తలెత్తకుండా సంబంధిత ప్రైవేట్ భూ యజమానులు వెంటనే కంచె ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైతే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, పర్యవేక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆంజనేయ నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆర్‌డబ్ల్యూఏ) సభ్యుల సేవలను కమిషనర్, జోనల్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. కాలనీల పరిశుభ్రతలో స్థానిక సంఘాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. నగరాన్ని స్వచ్ఛంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, అధికారులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.



## విధి నిర్వహణలో సమయం పాటించాలి

### డీఎంహెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్

హైదరాబాద్, జూన్ 11: నూతనంగా బాధ్యతలు చేపట్టిన హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యాధికారి (డీఎంహెచ్‌ఓ) డా. పుట్ల శ్రీనివాస్ గురువారం ముషీరాబాద్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ)లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కేంద్రంలో అమలవుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన ఆయన, అల్ట్రాసౌండ్ యూనిట్, ఎక్స్‌రే విభాగం, ల్యాబ్, టీబీ యూనిట్, ఔషధ పంపిణీ కేంద్రం తదితర సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు, సిబ్బందితో సమావేశమైన డీఎంహెచ్‌ఓ పలు సూచనలు చేశారు. విధి నిర్వహణ సమయాలను కచ్చితంగా పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని, గర్భిణులకు మెరుగైన సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

అసంక్రమిత వ్యాధుల (ఎన్‌సీడీ) గుర్తింపు పరీక్షలు, టీకాల కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజారోగ్య సేవల బలోపేతానికి ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. తనిఖీ సందర్భంగా కేంద్రంలోని సౌకర్యాలు, సేవల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే మరింత మెరుగుదలకు అవసరమైన సూచనలు అందించారు. ముషీరాబాద్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మనోజ్ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుర్తూరు పాఠశాలలో ఘనంగా బడిబాట



తొర్రూరు, జూన్ 11 వాయిస్ టుడే : గుర్తూరు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం బడిబాట కార్యక్రమాన్ని ప్రధానోంపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖాధికారి సత్య నారాయణ గారు, తొర్రూరు మండల విద్యాశాఖాధికారి ఎం. బుచ్చయ్య సందర్శించారు,ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడిన జిల్లా విద్యాశాఖాధికారి గత విద్యా సంవత్సరంలో పాఠశాలలో 88 మంది విద్యార్థులు ఉండగా, ఈ సంవత్సరం ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసి అదనంగా విద్యార్థులను చేర్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇందుకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు పి తిరుమలేశు తో పాటు ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు పి తిరుమలేశు ను శాలువాతో సన్మానించారు,అదేవిధంగా గ్రామ సర్పంచ్ శ్రీమతి కవిత బాలకృష్ణ గారి ఇద్దరు మనుమరాళ్లను జిల్లా విద్యాశాఖాధికారి సమక్షంలో పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా వారిని డీఈఓ, ఎంఈఓ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఇదే పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న గౌతమి తన ఇద్దరు పిల్లలను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తున్నందుకు ఆమెను ప్రత్యేకంగా ప్రశంసించారు,ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యావంతులైన ఉపాధ్యాయులు సేవలందిస్తున్నారని, నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని డిఈఓ తెలిపారు. అలాగే ఈ విద్యా సంవత్సరం నుంచి గుర్తూరుకు ప్రీ-ప్రైమరీ పాఠశాల మంజూరైందని, మూడు సంవత్సరాల వయస్సు గల చిన్నారులను కూడా చేర్పించుకోవచ్చని పేర్కొన్నారు. అదనంగా ఈ సంవత్సరం నుంచి విద్యార్థులకు అల్పాహారం కూడా అందజేయనున్నట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## తాటిచెట్టుపై నుంచిపడి గీత కార్మికుడికి గాయాలు

తొర్రూరు, జూన్ 11 వాయిస్ టుడే : తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన మార్క కొమురయ్య గౌడ్ (66) అనే గీత కార్మికుడు రోజు మాదిరిగానే తాటిచెట్టు ఎక్కుతున్న క్రమంలో గురువారం ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడిపోవడంతో గాయాలయ్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన తొర్రూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన గీత కార్మికుడి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అమ్మాపురం గౌడ సంఘం సర్పంచ్ మార్క శ్రీనివాస్ గౌడ్ కోరారు.



## నరేంద్ర దామోదర దాస్ మోడీ పేరున రుద్రాభిషేకం, రాహుకేతు పూజలను ఘనంగా నిర్వహించిన కోలా ఆనంద్

### దేశ చరిత్రలో నేటికి 4,400 రోజుల అత్యధిక కాలం ప్రధానిగా పరిపాలించిన ఘనతను సాధించిన మోడీ కి శుభాకాంక్షలు

### ముక్కంటి ఆలయంలో నరేంద్ర దామోదర దాస్ మోడీ పేరున రాహుకేతు పూజలు

శ్రీకాళహస్తి (వాయిస్ టుడే) :భారతీయ జనతా పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ ఇంచార్జీ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ నాయకత్వంలో ప్రియతమా ప్రధాని నరేంద్ర దామోదర దాస్ మోడీ పేరున రుద్రాభిషేకం మరియు రాహుకేతు పూజలను ఘనంగా నిర్వహించడం జరిగినది. దేశ చరిత్రలో అత్యధిక కాలం నిరంతరాయంగా దేశ ప్రధానమంత్రిగా పరిపాలించిన ఘనతను సాధించిన మోడీ నాయకత్వం వర్ధిల్లాలని ఆయాయురాగ్యాలతో పాటు మరెంత శక్తిని ప్రసాదించాలని ఆయన పేరుతో ముక్కంటీశ్వరుని ఆలయంలో భక్తీ శ్రద్ధలతో పూజలు నిర్వహించడమైనది. దేశాన్ని "సంక్షేమం-అభివృద్ధి" దేశ రక్షణతో పాటు భారత్ ను ప్రపంచ అగ్రగామిగా నిలిపేందుకు మోడీ కి శ్రీకాళహస్తీశ్వరా స్వామీవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని రుద్రాభిషేకం మరియు రాహుకేతు పూజలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ 7 శతాబ్దాల నాటి నెహ్రూ పేరున ఉన్న 4,398 రోజుల పరిపాలన చరిత్రను జూన్ 10న అధిగమించి నేటితో 4,400 రోజులు పూర్తి చేసుకుని, అవినీతి రహిత ప్రధానిగా ఎక్కువ కాలం పని చేసిన ఎలక్టెడ్ పీఎంగా నరేంద్ర దామోదర దాస్ మోడీ నిలిచారని కోలా ఆనంద్ తెలిపారు. భారతదేశ రాజకీయ చరిత్రలో అత్యధిక కాలం 4,400 రోజుల ప్రయాణంలో ఒక సమర్థవంతమైన, సుసంపన్నమైన మరియు స్వావలంబన గల నవభారత నిర్మాణంలో ఒక స్వర్ణయుగం లాంటిది. కోట్లాది మంది భారతీయుల నమ్మకం, ప్రేమ మరియు అపారమైన ప్రజాదరణకు ప్రధాని నరేంద్ర దామోదర దాస్ మోడీ నేటికి 4,400 రోజుల సుదీర్ఘ సేవయే నిదర్శనమని మోడీ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ.. యావత్తు భారతావని దేశం కోసం, ధర్మం కోసం, దేశ అభివృద్ధి కోసం ఆయన బాటలో నడవాలని యువత ఆదర్శంగా పనిచేయాలని కోలా ఆనంద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు వేదం కృష్ణయ్య, బాగీతి వెంకటేష్, పార్టీ నాయకులు జీవి అమర్నాథ్, చాగణం శైలజా, రామ్ ఉమా సింగ్, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, మద్దు వాసు యాదవ్, కన్నా వెంకటేశ్వర్లు, డక్కిలి శివ, గోవర్ధన్, వెంకటగిరి హరి, తానికొండ్ల భరత్ నాయుడు, యశ్వంత్, సురేష్ , చెందు, రమేష్ నాయుడు, నాని, నైనారు శ్రీనివాసులు, వెంకటరాయులు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## EBG గ్రూప్ మరియు యూనివర్సల్ ఫిట్‌నెస్ ఆస్ట్రేలియా 300 కోట్ల భారతదేశ విస్తరణ ప్రణాళికను ప్రకటించాయి

### - ఏకీకృత వెల్‌నెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్లాట్‌ఫామ్‌ను నిర్మించడం

ఈ భాగస్వామ్యం ద్వారా 2030 నాటికి భారతదేశ ఫిట్‌నెస్ మార్కెట్ 37,700 కోట్లకు చేరుకునే సమయంలో 30కి పైగా ప్రీమియం హెల్త్ మరియు వెల్‌నెస్ సాంకేతికతలను దేశవ్యాప్తంగా ప్రారంభించాలని లక్ష్యం. EBG గ్రూప్ ఆస్ట్రేలియా-ఆధారిత యూనివర్సల్ ఫిట్‌నెస్ గ్రూప్‌తో ప్రత్యేక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. భారతదేశంలో ఏకీకృత ఆరోగ్యం, ఫిట్‌నెస్, పునరావాసం మరియు వెల్‌నెస్ గమ్యస్థానాల కొత్త వర్గాన్ని ప్రవేశపెట్టడానికి ఈ భాగస్వామ్యం ద్వారా అయిదేళ్లలో 300 కోట్ల పెట్టుబడి మార్గం ప్రణాళిక చేయబడింది. భారత వెల్‌నెస్ ఆర్థిక వ్యవస్థలో వేగంగా మారుతున్న అవకాశాలను ఈ భాగస్వామ్యం పరిష్కరించాలని లక్ష్యం. వినియోగదారులు సాంప్రదాయిక జిమ్ సభ్యత్వాలకు మించి ఫిట్‌నెస్, రికవరీ, నివారణ ఆరోగ్యం మరియు లైఫ్‌స్టైల్ అనుభవాలను ఒకే చోట అందించే సమగ్ర పరిష్కారాల వైపు మారుతున్నారు.



## తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళన కరపత్రం ఆవిష్కరణ

ఖమ్మం, జూన్ 11 (వాయిస్ టుడే ): ఈనెల 21న హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర జరిగే తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం కరపత్రాన్ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ రాష్ట్ర కార్యదర్శి,చిన్నారి హాస్పిటల్ అధినేత కే వి కృష్ణారావు తో కలిసి తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పిడమర్తి రవి ఆవిష్కరించారు.తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం, గృహ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు ,25 వేల పెన్షన్ ,మరియు గౌరవం కోసం జరిగే ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు నక్క మహేష్, చందర్ నాయక్, మీసాల మహేష్ పాల్గొన్నారు.

# కరీంనగర్ నూతన కలెక్టరేట్ ఈ నెలాఖరులో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం



కరీంనగర్:వాయిస్ టుడే కరీంనగర్ జిల్లా ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నూతన కలెక్టరేట్ భవనాన్ని ఈ నెలాఖరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్మితమైన నూతన కలెక్టరేట్‌ను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి మంత్రి పరిశీలించారు. భవనంలోని వివిధ విభాగాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. మంత్రి మాట్లాడుతూ నూతన కలెక్టరేట్ జిల్లా అభివృద్ధికి పరిపాలనా కేంద్ర బిందువుగా నిలుస్తుందని పేర్కొన్నారు. గతంలో ప్రారంభమైన నిర్మాణ పనులు వివిధ కారణాలతో ఆలస్యమయ్యాయని, కలెక్టర్ చిత్రా మిశ్రా ప్రత్యేక చొరవతో మిగిలిన పనులు వేగంగా పూర్తయ్యాయని ఆయన అభినందించారు.

ఈ నెలాఖరులో జరగనున్న ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించడంతో పాటు జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారని మంత్రి వెల్లడించారు. అనంతరం మున్సిపల్ శాఖకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, అలాగే శాతవాహన విశ్వవిద్యాలయంలో చేపట్టిన అభివృద్ధి పనులు కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు.

కలెక్టరేట్‌ను అన్ని ఆధునిక సౌకర్యాలు, సాంకేతిక వసతులు, పౌర సేవలకు అనుకూలమైన విధంగా రూపొందించినట్లు మంత్రి పేర్కొన్నారు. సుడా ఆధ్వర్యంలో గ్రీనరీ, ల్యాండ్‌స్కేపింగ్ పనులు చేపట్టి పర్యావరణ హిత వాతావరణాన్ని కల్పిస్తున్నట్లు చెప్పారు. జిల్లా కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలను ఒకే ప్రాంగణంలోకి తీసుకువచ్చి ప్రజలకు మరింత సులభమైన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కరీంనగర్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. విద్యా రంగంలో శాతవాహన విశ్వవిద్యాలయం అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు, లా కాలేజీ, ఫార్మసీ కాలేజీ ఏర్పాటు ద్వారా ఉన్నత విద్యా అవకాశాలు పెరిగాయని చెప్పారు. ఆరోగ్య రంగంలో కరీంనగర్‌ను హెల్త్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

వాయిస్
హైదరాబాద్
శుక్రవారం 12 జూన్ 2026

## బి ఆర్ ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలి

**బి ఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్**



హుజూరాబాద్, జూన్ 11 (వాయిస్ టుడే): ఈ నెల 12 న జమ్మికుంట ఎంపీఆర్ గార్డెన్లో నిర్వహించ తలపెట్టిన బి ఆర్ ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం తో పాటు సర్ పై నిర్వహించే శిక్షణ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రులు తన్నీరు హరీశ్ రావు, తాటిపర్తి జీవన్ రెడ్డి, గంగుల కమలాకర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, హుజురాబాద్ నియోజకవర్గం సభ్యత్వ నమోదు కార్యక్రమ ఇంచార్జ్ చిరుముల్ల రాకేష్ పాల్గొంటారని తెలిపారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయ కమిటీ సభ్యులు, బిఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ నాయకులు ఇరుమళ్ళ సురేందర్ రెడ్డి, గం దె శ్రీనివాస్, కటుకూరి మల్లా రెడ్డి, కొలిపాక శ్రీనివాస్, మొలుగు పూర్ణ చందర్, గఫార్, బండ నరేష్,పోరెడ్డి శాంతన్ రెడ్డి, పుల్లూరి ప్రభాకర్ రావు , తాళ్లపెల్లి శ్రీనివాస్, మంద సతీష్, ధనవర్ష రాజు , ఆర్కే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలి**

**– తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము**



ఇల్లందుకుంట జూన్ 11 (వాయిస్ టుడే): గురువారం రోజున ఇల్లందకుంట మండల కేంద్రంలో రాము మాట్లాడుతూ, వర్షాకాలం వ్యవసాయ సీజన్ ప్రారంభమైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు హామీ ఇచ్చిన రైతు భరోసా నిధులను ఇప్పటివరకు విడుదల చేయకపోవడం రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని పేర్కొన్నారు. రైతులు ప్రస్తుతం విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసే కీలక సమయంలో ఉన్నారని, రైతు భరోసా నిధులు అందకపోవడంతో సాగు పనులు ఆలస్యమవుతున్నాయని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి ?15,000 రైతు భరోసా అందజేస్తామని హామీ ఇచ్చిందని, అయితే ఆ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతుల ఖాతాల్లో ఎకరానికి ?15,000 చొప్పున రైతు భరోసా నిధులను జమ చేయాలని, వ్యవసాయానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి ఇచ్చిన హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని కోరారు. రైతాంగ సమస్యలను పరిష్కరించకపోతే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## పారదర్శక దర్యాప్తుతో నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**వేములవాడ సబ్–డివిజన్ పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం.**



వేములవాడ, జూన్ 11(వాయిస్ టుడే); వేములవాడ సబ్–డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తు లో ఉన్న కేసుల పురోగతి, నాన్ – బెయిలబుల్ వారెంట్ల అమలు, పోలీసు సిబ్బంది పనితీరు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా లో నమోదయ్యే ప్రతి కేసు లో పారదర్శకంగా, నిష్పాక్షికంగా దర్యాప్తు నిర్వహించి నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న పాత కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను గుర్తించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల్లో అవసరమైతే న్యాయ సలహాలు తీసుకుని దర్యాప్తు ను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. పెండింగ్ నాన్–బెయిలబుల్ వారెంట్ల అమలుపై ప్రతిరోజూ పర్యవేక్షణ నిర్వహించి, నిందితుల అరెస్టులో నిర్లక్ష్యానికి తావివ్వవద్దని స్పష్టం చేశారు. పోలీసుల ప్రవర్తనే శాఖ ప్రతిష్ఠను నిర్ణయిస్తుందని, విధుల నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి సీఐ , ఎస్.ఐ తమ పరిధిలో స్థానిక ఇంటెలిజెన్స్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి ముందస్తు సమాచార సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ పోలీసు శాఖపై విశ్వాసాన్ని పెంపొందించేలా పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఎస్పీ లు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు , సి.ఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, మధుకర్, ఎస్.ఐ లు కిరణ్ కుమార్, రమాకాంత్, రమేష్, రామ్మోహన్, ప్రేమనందం, మోతిరాం, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రైవేటు కళాశాలల్లో ఫీజు రాయితీ కల్పించాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) జూన్ 11: నిర్మల్ జిల్లాలో ప్రవేట్ కళాశాలలో పాత్రికేయుల పిల్లలకు కళాశాల ట్యూషన్ ఫీజులో 50% రాయితీ అందించాలని కోరుతూ తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ సభ్యులు డీఐఈవో పరుశురామ్కు వినతిపత్రం అందించారు. ఇప్పటికే ప్రైవేటు పాఠశాలలో 50% ఫీజు రాయితీ ఇస్తున్నారని కళాశాలల్లో సైతం దీన్ని వర్తించేలా చూడాలని డిమాండ్ చేశారు. యూనియన్ సభ్యులు రమేష్, రాహుల్ గౌడ్, సురేష్, భీమేష్ తదితరులున్నారు.





# ప్రకృతి వ్యవసాయానికి కేంద్రం అండగా నిలవాలి

**– కేవీకే సమావేశంలో**
**బండి సంజయ్‌కు సంద మహేందర్ వినతి**

**ప్రకృతి వ్యవసాయ విశిష్టతలను వివరించి**
**కేంద్ర మంత్రిని సన్మానించిన**
**సంద మహేందర్**
**– మోదీ 12 ఏళ్ల పాలనా విజయాల**
**పుస్తకాల అందజేత**

జమ్మికుంట జూన్ 11 (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)లో ప్రకృతి వ్యవసాయంపై నిర్వహించిన అవగాహన సమావేశంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ కార్యకర్త సంద మహేందర్ కేంద్ర మంత్రితో ప్రత్యేకంగా భేటీ అయి ప్రకృతి వ్యవసాయం ప్రాధాన్యం, రైతులకు కలిగే ప్రయోజనాలు, రసాయన రహిత సాగు అవసరం, భూసార పరిరక్షణ, ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తి వంటి అంశాలను సవివరంగా వివరించారు. ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న అధిక సాగు ఖర్చులు, రసాయన ఎరువుల వినియోగం వల్ల ఏర్పడుతున్న సమస్యలకు ప్రకృతి వ్యవసాయం సమర్థవంతమైన ప్రత్యామ్నాయమని సంద మహేందర్ తెలిపారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, ప్రకృతి వ్యవసాయ ఉద్యమానికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో గత 12 సంవత్సరాలుగా దేశంలో అమలైన అభివృద్ధి, సంక్షేమ, వ్యవసాయ, మౌలిక వసతుల రంగాల విజయాలను వివరిస్తూ రూపొందించిన ప్రత్యేక పుస్తకాలను సంద మహేందర్ కేంద్ర మంత్రికి అందజేశారు. దేశ అభివృద్ధిలో రైతాంగం కీలక పాత్ర పోషిస్తోందని, రైతుల సంక్షేమానికి ప్రకృతి వ్యవసాయం వంటి సుస్థిర వ్యవసాయ విధానాలు ఎంతో అవసరమని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. రైతులు ఆరోగ్యకరమైన వ్యవసాయ పద్ధతులను అవలంబించి భూమి సారాన్ని కాపాడుకోవడంతో పాటు అధిక ఆదాయాన్ని సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, బీజేపీ నాయకులు మరియు ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహకులు పాల్గొన్నారు.



## అందుబాటులో ఉండాలి.. వైద్యం అందించాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల సుందరయ్య నగర్ అర్బన్ పీహెచ్ సీ ఆకస్మిక తనిఖీ**

సిరిసిల్ల, జూన్ 11(వాయిస్ టుడే): వైద్యులు, సిబ్బంది అందుబాటు లో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల సుందరయ్య నగర్ లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్ సీ)లో జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఓపీ, వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. ఏఎన్సీ నమోదు, ఎన్సీడీ స్క్రీనింగ్ టెస్టులపై ఆరా తీశారు. వ్యాక్సిన్ గది, మందులు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని, ప్రభుత్వ వైద్యశాలల్లోనే ప్రసవాలు, చికిత్స పొందేలా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత పై వివరించాలని పేర్కొన్నారు. సబ్ సెంటర్ లలో మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఎన్ సీడీ స్క్రీనింగ్ టెస్టులు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

## యువతి అదృశ్యం – తల్లి తండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు



జమ్మికుంట జూన్ 11 (వాయిస్ టుడే): జమ్మికుంట మండల పరిధిలోని గండ్రపల్లి గ్రామానికి చెందిన గుంటి మమత అనే 30 ఏళ్ల యువతి ఇంట్లో ఎవరికీ చెప్పకుండా అదృశ్యమైనట్లు స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. గ్రామానికి చెందిన వ్యవసాయదారుడు గుంటి అయిలయ్య చిన్న కూతురైన మమత డిగ్రీ వరకు చదువుకుని ఇంటి వద్దనే ఉంటోంది. గత కొంతకాలంగా తండ్రి ఆమెకు వివాహం చేయడానికి పలు సంబంధాలు తీసుకువచ్చినప్పటికీ, పెళ్లి ఇష్టం లేదంటూ ఆమె తిరస్కరిస్తూ వచ్చింది. దీంతో తండ్రి అయిలయ్య నువ్వు ఎవరినైనా ప్రేమిస్తే చెప్పమ్మా అని అడగగా, తాను మంచిర్యాలకు చెందిన రవికుమార్ అనే యువకుడిని ప్రేమిస్తున్నట్లు మమత తెలిపింది. దానికి తండ్రి కూడా సానుకూలంగా స్పందిస్తూ సరే నీ ఇష్టం అని చెప్పారు. అయినప్పటికీ, గురువారం రోజు తెల్లవారుజామున మూడు నుండి నాలుగు గంటల ప్రాంతంలో కుటుంబ సభ్యులందరూ నిద్రిస్తున్న సమయంలో మమత ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్ళిపోయింది. ఉదయం లేచి చూసేసరికి ఆమె కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో విస్తృతంగా వెతికినప్పటికీ ఎలాంటి ఆచూకీ లభించలేదు. అదృశ్యమయ్యే సమయంలో ఆమె ఎరుపు రంగు టీ షర్ట్, నైట్ ప్యాంట్ ధరించి ఉందని, సుమారు 5.4 అడుగుల ఎత్తు, చామనఛాయ రంగు కలిగి ఉంటుందని తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నారు. తన కూతురు మమత ప్రస్తుతం ఆ రవికుమార్ అనే యువకుడి వద్దే ఉండి ఉంటుందని అనుమానం వ్యక్తం చేస్తూ తండ్రి అయిలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## TG-20లో కప్ సాధిస్తే నెల జీతం జట్టుకే..

**ఘనంగా వరంగల్ వారియర్స్ గ్రీట్ అండ్ మీట్ కార్యక్రమం**

**వరంగల్ వారియర్స్‌కు ఎమ్మెల్యే నాయిని భరోసా**



హనుమకొండ,వాయిస్ టుడే: హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో TG-20 క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా వరంగల్ వారియర్స్ జట్టు గ్రీట్ అండ్ మీట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,యూత్ ఐకాన్ విష్ణు రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్యం,వ్యవసాయ రంగాల అభివృద్ధితో పాటు క్రీడలకు కూడా పెద్దపీట వేస్తోందని అన్నారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు,క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.

స్థానిక ఎమ్మెల్యేగా క్రీడాకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే TG-20 టోర్నమెంట్‌లో వరంగల్ వారియర్స్ జట్టు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి కప్‌ను సాధించాలని ఆకాంక్షించారు. వరంగల్ పేరు రాష్ట్రవ్యాప్తంగా మారుమోగేలా జట్టు రాణించాలని కోరారు. వరంగల్ వారియర్స్ జట్టు TG-20 టోర్నమెంట్ విజేతగా నిలిచి కప్‌ను సాధిస్తే తన ఒక నెల ఎమ్మెల్యే జీతాన్ని జట్టుకు ప్రోత్సాహకంగా అందజేస్తానని ప్రకటించారు. స్థానికంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ప్రాక్టీసింగ్ చేసుకునే విధంగా జిల్లా అధికార యంత్రాంగంతో మాట్లాడానని అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. యువ నాయకులు,యూత్ ఐకాన్ విష్ణు రెడ్డి మాట్లాడుతూ యువ క్రికెటర్లకు ప్రోత్సాహం అందించేందుకు వరంగల్ వారియర్స్ జట్టు చేస్తున్న కృషిని అభినందించారు. క్రీడా రంగంలో వరంగల్ యువత మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ వారియర్స్ టీమ్ కో–ఓనర్స్ ఫణి చిత్తినేని, వరుణ్ జూపల్లి, ధీరజ్ ఇందూరు,జట్టు కోచ్,జట్టు సభ్యులు,క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పత్తికి బదులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలి

**మండల వ్యవసాయ అధికారిణి సరిత**



ముదిగొండ జూన్ 11 (వాయిస్ టుడే) : ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాఘవాపురం గ్రామ రైతులు అధిక నీరు, ఎక్కువ పెట్టుబడి అవసరమయ్యే పత్తి (కాటన్) పంటకు బదులుగా తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి (వీూూ) సరిత ఒక ప్రకటనలో సూచించారు. ఈ ఏడాది వర్షాలు తక్కువగా ఉన్నందున రైతులు సాంప్రదాయ పద్ధతుల్లో పత్తి వైపు వెళ్తే తెగుళ్ల ఉధృతి పెరిగి, పెట్టుబడులు నష్టపోయే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు. ఈ తరుణంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు తక్కువ నీటితో, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఇచ్చే కందులు, పెసర్లు, మినుములు వంటి పప్పు ధాన్యాల పంటలను వేసుకోవడం ఉత్తమమని, ఇవి భూమి సారాన్ని కూడా పెంచుతాయని ఆమె తెలిపారు. వీటితో పాటు వర్షాభావ పరిస్థితులను తట్టుకోగల జొన్నలు, సజ్జలు, రాగులు, కొర్రలు వంటి తృణధాన్యాలను లేదా మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న వేరుశనగ, నువ్వులు, పొద్దుతిరుగుడు వంటి నూనెగింజల పంటలను ఎంచుకోవాలని కోరారు. ప్రత్యామ్నాయ పంటలు వేసేటప్పుడు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలని, పొలంలో తేమను కాపాడుకునేందుకు అంతరకృషి పద్ధతులను పాటించాలని సూచించారు. విత్తనాలు, సబ్సిడీలు మరియు ఇతర సాంకేతిక సలహాల కోసం రాఘవాపురం రైతులు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారిని (AEO) లేదా మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాల్సిందిగా సరిత ఈ ప్రకటన ద్వారా కోరారు.

# అవకతవకలు లేకుంటే నర్సరీ గేటుకు తాళాలు ఎందుకు

## అక్రమాలు బయటపడతాయనే బీఆర్ఎస్ నాయకులను అడ్డుకున్నారు

### మాజీ జడ్పీటిసి మంగళపల్లి శ్రీనివాస్



తొర్రూరు, జూన్ 11 వాయిస్ టుడే : తొర్రూరు మండలం హరిపిరాల సమీపంలోని ఆయిల్ ఫామ్ నర్సరీలో జరుగుతున్న అవకతవకలను బీఆర్ఎస్ నాయకులు ఇటీవల వెలుగులోకి తీసుకురావడంతో రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. బుధవారం నర్సరీని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నేతలు చేసిన ఆరోపణలు నిరాధారమని ప్రకటించిన నేపథ్యంలో, వాటిని ఆధారాలతో నిరూపించేందుకు గురువారం మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు మరోసారి నర్సరీకి వెళ్లారు. అయితే నర్సరీ వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ నాయకులను సిబ్బంది లోపలికి అనుమతించకుండా గేటుకు తాళం వేసి అడ్డుకున్నారు. అధికారుల అనుమతి లేకుండా ఎవరినీ లోపలికి అనుమతించబోమని సిబ్బంది చెప్పడంతో బీఆర్ఎస్ నాయకులు గేటు ఎదుటే బైఠాయించి నిరసన తెలిపారు. నర్సరీలో జరిగినట్లు చెబుతున్న అక్రమాలకు సంబంధించిన ఫోటోలను ప్రదర్శిస్తూ అధికారులను నిలదీశారు. నినాదాలు చేస్తూ తమ ఆందోళనను వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, తాము మంగళవారం నర్సరీలో జరుగుతున్న అవకతవకలను మాత్రమే ప్రశ్నించామని, కాంగ్రెస్ పార్టీ, స్థానిక ఎమ్మెల్యే లేదా ఇతర ప్రజాప్రతినిధుల పేర్లను ఎక్కడా ప్రస్తావించలేదని తెలిపారు. అయితే కాంగ్రెస్ నాయకులు రాజకీయ కోణంలో స్పందిస్తూ బీఆర్ఎస్‌పై విమర్శలు చేయడం సరికాదన్నారు. రైతులకు నాణ్యమైన ఆయిల్ ఫామ్ మొక్కలు అందించాల్సిన నర్సరీల్లో నాసిరకం విత్తనాలు, నాసిరకం వర్మీ కంపోస్ట్, నాసిరకం మట్టి, నాసిరకం ఎరువులు వినియోగించడం వల్ల వేలాది మొక్కలు దెబ్బతింటున్నాయని ఆరోపించారు. 2026 జనవరిలో నాటిన 60 వేల స్ప్రింగ్ వెరైటీ విత్తనాల్లో కేవలం 30 వేల విత్తనాలు మాత్రమే మొలకెత్తడం ఆందోళనకర విషయమన్నారు. నర్సరీలో మూడు షెడ్లు ఉండగా 24 మంది కూలీలు పనిచేయాల్సి ఉండగా కేవలం 11 మందితోనే పనులు నిర్వహిస్తున్నారని, దీని వల్ల మొక్కల సంరక్షణ సక్రమంగా జరగడం లేదన్నారు.

గ్రేడ్-1 మొక్కలను నాలుగు నెలల తర్వాత బయటకు తీసి పెంచాల్సి ఉండగా ఏడు నెలలు గడిచినా తరలించకపోవడం వల్ల మొక్కలు బలహీనపడుతున్నాయని తెలిపారు. నీటి కొరత, ఎరువుల నిర్వహణలో లోపాలు, నాసిరకం సామగ్రి వినియోగం కారణంగా దాదాపు 40 శాతం మొక్కలు నష్టపోయినట్లు తమ పరిశీలనలో గుర్తించామని పేర్కొన్నారు. నర్సరీలో పనిచేస్తున్న కూలీలకు ప్రభుత్వం నిర్ణయించిన వేతనాలు చెల్లించడం లేదని, ఒక్కో కూలీకి సుమారు రూ.1.50 లక్షల వరకు బకాయిలు ఉన్నాయని ఆరోపించారు. రైతుల పక్షాన నిలవాల్సిన కాంగ్రెస్ నాయకులు ఈ అంశాలపై స్పందించకుండా అధికారులకు వత్తాసు పలకడం బాధాకరమన్నారు. అవకతవకలు లేవని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నట్లయితే బీఆర్ఎస్ నాయకులను నర్సరీలోకి ఎందుకు అనుమతించలేదని ప్రశ్నించారు. గేటుకు తాళం వేయడమే అక్కడ ఏదో దాచిపెట్టే ప్రయత్నం జరుగుతోందనే అనుమానాలకు బలం చేకూరుస్తోందన్నారు.

జిల్లా కలెక్టర్, ఆయిల్ ఫెడ్ చైర్మన్, సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి హరిపిరాల, గోపాలగిరి ఆయిల్ ఫామ్ నర్సరీలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మంగళపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రైతులకు నాణ్యమైన మొక్కలు అందించి ఆయిల్ ఫామ్ సాగుపై విశ్వాసం పెంచేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ టౌన్ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, పట్టణ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు అంకూస్, మండల నాయకుడు కాలునాయక్, హరిపిరాల సర్పంచ్ స్వాతి రాజు, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ విజయ్ కుమార్ , రాజబాబు , జటోత్ బాలు నాయక్, అనంతరెడ్డి ,ఎండి అబ్బాస్,మురళీకృష్ణారెడ్డి, శోభన్ ,లింగేష్ యాదవ్ ,రాంబాబు ,రమేష్ నాయక్, రాజు, ఆయిల్ ఫామ్ రైతులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఖానాపూర్ నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్, డీఎఫ్ఓతో కలిసి విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

### ఎమ్మెల్యే చొరవతో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేస్తామని హామీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) జూన్ 11: నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం లో నిర్మల్ జిల్లా కలెక్టర్ మరియు అటవీ శాఖ జిల్లా అధికారి తో కలిసి పెంబి కడెం మండలాల్లో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అధికారులు నాయకులతో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే గ్రామాల్లోని సమస్యలు ప్రజలతో సమీక్ష నిర్వహించి వారి సమస్యలు తెలుసుకున్నారు ఈరోజు ఉదయం ద్విచక్ర వాహనంతో ప్రారంభమైన పర్యటన నియోజకవర్గంలోని మారుమూల మారుమూల గ్రామంలో అధికారులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు పలు గ్రామాల్లో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకై ప్రజలందరూ కృషి చేయాలని అన్నారు మన నిర్మల్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన అల్లంపల్లి మరియు పరిసర ప్రాంతాల గ్రామస్తులతో సమీక్ష సమావేశంలో వారి సమస్యలపై చర్చించాము తొందర్లోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆరోజు మాటిచ్చారు కలెక్టర్ కార్యాలయంలో ఇచ్చిన మాట ప్రకారం గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ గారు అటవీశాఖ అధికారి వారి సమస్యలు తెలుసుకొని అల్లంపల్లి రవాణా సౌకర్యం రోడ్డు పనుల ప్రారంభం త్వరలోనే చేస్తామని గ్రామంలో కావలసిన విద్య వైద్య ప్రజలకు అవసరమైన సదుపాయాలన్నీ కలిగిస్తామని హామీ ఇచ్చారు.

## హుగ్గెల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమం

### పాల్గొన్న గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ విమల శ్రీనివాస్ రెడ్డి




ఝరాసంగం జూన్ 11 (వాయిస్ టుడే) : జహీరాబాద్ మండలంలోని హుగ్గెల్లి గ్రామ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో గురువారం బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.... గ్రామంలో నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిల్లలను గుర్తించి ప్రీ ప్రైమరీ స్కూల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులకు అవగాహన చేయడం జరిగింది అని అన్నారు. అదేవిధంగా డ్రాప్ అవుట్ అయిన పిల్లలకు మళ్ళీ పాఠశాలకు వచ్చే విధంగా ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత యూనిఫామ్, మధ్యాహ్నం భోజనంలో పౌష్టికాహారం, ఉచిత పెన్ను , పాఠ్య పుస్తకాలు, నోటుబుక్కులు కాక అదనంగా పలు సౌకర్యాలను పేద విద్యార్థులకు కల్పించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బడిబాట- విద్యాబాట , ప్రతి పిల్లవాడు బడికి రావాలి, విద్యా హక్కు ప్రతి ఒక్కరి హక్కు, ప్రభుత్వ బడి -- పిల్లల భవిష్యత్తు మేలని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలకు వెళ్లే విద్యార్థిని, విద్యార్థుల పేరెంట్స్ కు ప్రభుత్వ పాఠశాలలో పంపిస్తున్న సౌకర్యాలు వివరించి ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను పంపే విధంగా అవగాహన చేసి పలువురు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విధంగా పేరెంట్స్ కు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల కరపత్రాల విడుదల




నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 11: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాలుగవ రాష్ట్ర మహాసభలు మహబూబ్నగర్ పట్టణంలో జూన్ 20 ,21 ,22 తేదీలలో నిర్వహించనున్నాం. 20 తేది నాడు మహబూబ్నగర్లో బహిరంగ సభను నిర్వహిస్తున్నాం. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా త్రిపుర మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ లిమాణిక్‌లి సర్కార్ హాజరవుతున్నారు. ఈ బహిరంగ సభకు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ లితమ్మినేని వీరభద్రంలి కూడా హాజరవుతున్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ లివిజయ రాఘవన్‌లి కామ్రేడ్ లిబి వెంకట్‌లి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ లిజి నాగయ్యలి కామ్రేడ్ లిఆర్ వెంకట్ రాములులి హాజరవుతున్నారు. రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లిటి సాగర్‌లి గారు తదితరులు హాజరవుతున్న ఈ సభకు నిర్మల్ జిల్లా నుండి వ్యవసాయ కార్మికులు హాజరై జయప్రదం చేయాలని కోరుతున్నాం ఈ సందర్భంగా నిర్మల్ లోని ఎస్టీయూ భవన్ వద్ద నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగెల్లి నరసయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బర్కుంట గంగారం జిల్లా కమిటీ సభ్యులు పానుగంటి నరేష్ కుమార్లు పాల్గొన్నారు. మూడు రోజులపాటు జరిగేటటువంటి ఈ మహాసభల్లో వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై చర్చించి నిర్ణయాలు తీసుకొని భవిష్యత్తులో వాటి పరిష్కారం కోసం పోరాడనున్నాం. గిరిజన ,గిరిజనేతర, పేదలు సాగు చేస్తున్న అన్ని రకాల భూములకు పట్టాలి ఇవ్వాలని వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం చేయాలని ఉపాధి హామీ కూలీలకు రోజు కూలి 800 రూపాయలు చెల్లించాలని, సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.



## ఎమ్మెల్యే యార్లగడ్డ చొరవతో నిడమానూరు నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ

కృష్ణా జిల్లా(గన్నవరం)వాయిస్ టుడే: విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామంలో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (ఆర్ఓబీ) నిర్మాణం నేపథ్యంలో రోడ్డు పోరంబోకు భూముల్లో నివసిస్తున్న నిర్వాసితులకు ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవతో ఆర్అండ్ఆర్ ప్యాకేజీ లభించింది. తమకు న్యాయం చేయాలని నిర్వాసితులు చేసిన విజ్ఞప్తిపై స్పందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, అర్హులైన ప్రతి కుటుంబానికి ఎలాంటి అన్యాయం జరగకుండా తగిన పునరావాసం కల్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. దీంతో విజయవాడ రూరల్ మండల తహసీల్దార్ సుగుణ నిర్వాసితులతో సమావేశమై ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్అండ్ఆర్ ప్యాకేజీ వివరాలను వెల్లడించారు. ప్యాకేజీ కింద ప్రతి అర్హ కుటుంబానికి రూ.6,36,000 నగదు పరిహారం అందజేయడంతో పాటు, నున్న గ్రామంలో రెండు సెంట్ల ఇళ్ల స్థలం పట్టా మంజూరు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. అధికారులు ప్రకటించిన ప్యాకేజీపై నిర్వాసితుల్లో అధిక శాతం మంది హర్షం వ్యక్తం చేస్తూ తమ అంగీకారాన్ని తెలిపారు. అభివృద్ధి పనుల కారణంగా ఇళ్లు కోల్పోతున్న పేద కుటుంబాలకు ఆర్థిక సాయం, ఇళ్ల స్థలం కల్పించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తమకు పెద్ద ఊరటనిచ్చిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు బండి వెంకట్రావు (నాని), అడుసుమిల్లి నవీన్, అరవపల్లి రమేష్, మాదల నాని బాబు, శుభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యార్లగడ్డ ఆదేశాల మేరకు ఆర్వో ప్లాంట్ల ప్రక్షాళన



కృష్ణా జిల్లా(గన్నవరం)వాయిస్ టుడే: నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ఆర్వో ప్లాంట్ల ప్రక్షాళనకు నడుం బిగించారు. ఆయన ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ప్రజలకు తాగునీరు అందిస్తున్న ఆర్వో వాటర్ ప్లాంట్‌లు పూర్తిస్థాయిలో ప్రక్షాళనకు నోచుకున్నాయి. తాగునీటిలో నాణ్యత లోపం వల్ల ప్రజలు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉన్నందున గన్నవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు వాటర్ ప్లాంట్లను తనిఖీలు చేసి ప్రజలకు నిర్దేశిత ప్రమాణాల మేరకు సురక్షిత తగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు 10 రోజుల క్రితం అధికారులు ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రంగంలో హుటాహుటిన దిగిన అధికారులు గన్నవరం మండలంలోని 36 ప్రయివేటు, 15 గ్రామపంచాయతీ, ఉంగుటూరు మండలంలోని 22 ప్రయివేటు, 6 పంచాయతీ, బాపులపాడు మండలంలోని 23 ప్రయివేటు, 16 పంచాయతీ, వెరసి మూడు మండలాల్లోని మొత్తం 118 ఆరో ప్లాంట్లో తనిఖీ చేసి ఈ ప్లాంట్ల ద్వారా ప్రజలకు అందిస్తున్న నీటి నమూనాలు సేకరించి ల్యాబుల్లో నాణ్యత పరీక్షలు చేయించారు. వీటిలో గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నడుస్తున్న ఉంగుటూరు మండలం నారయ్యఅప్పారావుపేట, వెల్దిపాడు ఆరో ప్లాంట్లు, గన్నవరం, గోపవరం గూడెం, బాపులపాడు మండలం కే. సీతారాంపురం, ఓగిరాల రంగన్నగూడెం గ్రామాల్లోని ఆర్వోప్లాంట్ల ద్వారా సరఫరా అవుతున్న తాగునీరు నిర్దేశిత ప్రమాణాల మేరకు లేకపోవడంతో ఈ వాటర్ ప్లాంట్లలో యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు నిర్వహించి ఫిల్టర్లు మార్చి కొత్త ఫిల్టర్లు ఏర్పాటు చేశారు. మూడు మండలాల్లోని ప్రైవేట్ ప్లాంట్ల నిర్వాహకులు ఎమ్మెల్యే తనిఖీలకు ఆదేశించినట్లు తెలిసిన వెంటనే తమ ప్లాంట్లకు మరమ్మతులు నిర్వహించి అన్ని సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం మూడు మండలాల్లోని 118 ఆర్వో ప్లాంట్లలోనూ ప్రజలకు సురక్షిత తాగునీరు అందుతున్నట్లు అధికారులు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ కు నివేదిక అందచేశారు. ప్రతి మూడు నెలలకు ఆర్వో ప్లాంట్లను తనిఖీ చేసి నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని యార్లగడ్డ ఆదేశించారు. సురక్షిత తాగునీరు అందించేదుకు చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే వెంకట్రావ్ కు ప్రజల కృతజ్ఞతలు తెలిపారు.



## గొల్లనపల్లి జంట చెరువుల అభివృద్ధి పనులపై తప్పుడు కథనాలను ఖండిస్తున్నాం

కృష్ణా జిల్లా, గన్నవరం(వాయిస్ టుడే) గన్నవరం నియోజకవర్గం గొల్లనపల్లి గ్రామ పరిధిలోని జంట చెరువుల్లో చేపడుతున్న అభివృద్ధి పనులపై ఒకప త్రికలో ప్రచురితమైన కథనం పూర్తిగా నిరాధారమైనది. రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలలో భయాందోళనలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని స్థానిక ప్రజాప్రతినిధులు గొల్లనపల్లి లోని వైస్ ప్రెసిడెంట్ సుబ్బారావు నివాసం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక నాయకులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కళ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు..టీడీపీ నాయకులు పల్లగాని వేణు మాట్లాడుతూ, “టిడిపి ప్రభుత్వం హయాంలోనే గ్రామంలో రూ.75 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులు చేశామన్నారు.అవి మీకు కనపడట్లేదా” అని సూటిగా ప్రశ్నించారు. సీపీఐ నాయకులు వెంగళ రంగారావు రాజకీయ స్వబుద్ధి కోసమే ఇటువంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పల్లగాని వేణు, గ్రామ వైస్ ప్రెసిడెంట్ సుబ్బారావు ఖండించారు.గతంలో ‘నీరు-చెట్టు’ చేపట్టిన కార్యక్రమాల ద్వారానే నేడు చెరువులు అభివృద్ధి చెందుతున్నాయని స్పష్టం చేశారు. ఇక్కడ ఎలాంటి అక్రమ మట్టి తవ్వకాలు జరగడం లేదన్నారు. స్థానిక రైతుల సాగునీటి అవసరాల కోసం, చెరువుల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడానికి చేపట్టిన పూడికతీత పనులు మాత్రమే చట్టబద్ధంగా కొనసాగుతున్నాయన్నారు.గతంలో జరిగిన దుర్ఘటనలను దృష్టిలో ఉంచుకుని, ఎలాంటి లోతైన గుంతలు తవ్వకుండా నిబంధనలకు లోబడే మట్టిని తొలగిసు _న్నామన్నారు. ఈ పనులన్నీ అధికారుల పూర్తి పర్యవేక్షణలోనే పారదర్శకంగా జరుగుతున్నాయన్నారు. కావున, గ్రామ ప్రజలు మరియు రైతులు ఈ నిరాధారమైన ఆరోపణలను నమ్మవద్దని, అభివృద్ధి పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నా మన్నారు. ఈ సమావేశంలో పలగాని వేణు, మాజి వైస్ సర్పంచ్ సుబ్బారావు, పల గాని వెంకయ్య టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు, పలాగని కొండలరావు టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు, అంకేం చిన్న పంగిడియ్య, దాసరి విజయరావు, టీడీపీ క్లస్టర్ ఇంచార్జి సతీష్, పాలకేంద్రం పలాగని నాగేశ్వరావు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వాయిస్

హైదరాబాద్
శుక్రవారం 12 జూన్ 2026



## కళాశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ కల్పించాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్11 : కళాశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ యూనియన్ (టిఎస్ జేయు) నిర్మల్ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం రోజు ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి జాదవ్ పరశు రాంకు టీఎస్ జేయు జిల్లా నాయకులు మెమోరండం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కళాశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల విద్యార్థులకు కళాశాల ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించాలని ఆయనకు కోరారు. ఇందుకు డిఐఈఓ సానుకూలంగా స్పందించి ఫీజులో 50% రాయితీ కల్పిస్తామని హామీనిచ్చారు. వెంటనే స్పందించిన డిఐఈఓ ఫీజు రాయితీకి సంబంధించిన సర్క్యులర్ కాపీని టిఎస్ జేయు నాయకులకు అందజేశారు. ఇందులో టీఎస్ జేయు నిర్మల్ జిల్లా అధ్యక్షులు సిరిగే రమేష్, ఉపాధ్యక్షులు సురేష్, ప్రధాన కార్యదర్శి, పొన్నం రాహుల్ గౌడ్, కోశాధికారి మందుల భీమేష్ లు పాల్గొన్నారు.



## నిర్మల్‌లో ప్రభుత్వ పీజీ కళాశాల మరియు డిగ్రీ కళాశాల భూములను ప్రభుత్వం వెంటనే సర్వే చేయించాలి

ఈ రెండు కూడా అత్యధికంగా బిసి విద్యార్థులు చదువుకునే విద్యాలయయలు వచ్చే విద్యా సంవత్సరంలో నిర్మల్ లో ఉన్నటువంటి పీజీ కళాశాలను పునరుద్ధరణ చేస్తే వాస్తవా విషయాలు బైటకి వస్తాయి.

అవసరమైతే మరోసారి యూనివర్సిటీ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ మరియు బిసి కమిషన్ కు నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక లేఖ రాస్తాం

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంబడి. చంద్రశేఖర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 11: నిర్మల్ పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ పీజీ కళాశాల మరియు డిగ్రీ కళాశాల భూములను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేయించి గతంలో ఎంత భూమి ఉండేది ఇప్పుడు ఎంత ఉందో నిర్మల్ ప్రజలకు తెలిపాలని నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్ తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు గురువారం ఆయన మాట్లాడుతూ నిర్మల్ పట్టణంలో గతంలో ఉన్నటువంటి పీజీ కళాశాల తరగతులు ఇక్కడ నడవకపోవడంతో పీజీ కళాశాల భూములు అన్యాక్రాంతం అయ్యే అవకాశం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు త్వరలోనే వీటిపై కాకతీయ యూనివర్సిటీ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ మరియు బిసి కమిషన్ కు ప్రత్యేక లేఖలు రాస్తామని ఆయన అన్నారు ఈ సమావేశంలో నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్మికులకు అధ్యక్షులు మరకంటి జీవన్. జిల్లా కోకన్వీనర్. కొత్తూరు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వాహనం నడిపి జైలు పాలైన వ్యక్తి

- ఎస్సై చంద్రకుమార్

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా జూన్-11 వాయిస్ టుడే : సుల్తానాబాద్ పట్టణం మార్కండేయ కాలనీకి చెందిన సల్ల కుమార్ అనే వ్యక్తి తరచుగా డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడటంతో సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్ అట్టి వ్యక్తిని గుర్తించి గురువారం కోర్టు నందు హాజరుపరచగా మెజిస్ట్రేట్ దుర్గం గణేష్ నిందితునికి నెల రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ రంజిత్ రావు మాట్లాడుతూ ఈ విధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చేయటం వల్ల ప్రజల ప్రాణాలకు నష్టం జరగడంతో పాటు, బాధితుల కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని, ఎవరు కూడా తాగి వాహనాలు నడపవద్దని అలా నడిపినట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శిక్ష పడటంలో ప్రముఖ పాత్ర పోషించిన కానిస్టేబుళ్లు రేణుక, దేవరాజు లను సిఐ అభినందించారు.

## భద్రాచలం పట్టణంలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

భద్రాచలం పట్టణం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం తెల్లవారుజామున భద్రాచలంలోని లాడ్జీలు, బస్టాండ్లలో పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అనుమానిత, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణే ధ్యేయంగా ఈ సోదాలు చేపట్టామని డీఎస్పీ అరుణ్ కుమార్ తెలిపారు. భద్రాచలం పట్టణంలోని మొత్తం 62 లాడ్జిలతోపాటు స్థానిక బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ఈ తనిఖీలు కొనసాగాయి. డాగ్ స్క్వాడ్ బృందాలతో లాడ్జిలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పట్టణ ప్రజల భద్రత దృష్ట్యా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని వెల్లడించారు. ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీల్లో ఇన్స్పెక్టర్ నాగరాజు, సబ్ ఇన్స్పెక్టర్లు, మహిళా పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెంబి మండలం గ్రామాల అభివృద్ధికి చర్యలు

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 11: పెంబి మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి తెలుసుకున్నారు. ఇటిక్యాల తండా, కోలం గూడా, చాకిరేవు, గమ్మెన ఎంగ్లాపూర్, ధూందారి, చేర్యాల కడెం మండలంలోని మిద్దెచింతల, అల్లంపల్లి, ఇస్లాంపూర్, అడ్డాల తిమ్మాపూర్, తదితర గ్రామాల్లో పర్యటించారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఉన్న అడ్డంకులు తొలగించేలా తగు చర్యలు తీసుకునేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గ్రామాలకు కమ్యూనికేషన్ వ్యవస్థ మెరుగు పరిచేలా రెవెన్యూ భూమిలో సెల్ టవర్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించేలా చొరవ చూపుతామని చెప్పారు. నాణ్యమైన విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మెరుగైన రోడ్డు రవాణా కల్పించేందుకు అవసరమైన చోట ఐరన్ బ్రిడ్జిలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు తొలిగించాలని చెప్పారు. ఆయా గ్రామాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వివరించారు. ఎఎన్ఎం, ఆశాలు స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. నిరంతరం పరిశుద్ధ్య పనులు కొనసాగించాలన్నారు. కోలం గూడాలో మొక్కలు నాటారు. అక్కడ నుంచి రోడ్డు సౌకర్యం లేని పలు గ్రామాలకు ఎమ్మెల్యే, కలెక్టర్ లు అధికారులతో కలిసి బైక్ పై పలు గ్రామాలు తిరిగారు. గమ్మెన ఎంగ్లాపూర్ గ్రామంలో బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ఏర్పాటు చేయనున్న ప్రదేశాన్ని పరిశీలించారు. టవర్ ఏర్పాటుకు స్థలాన్ని ఇచ్చిన గ్రామ రైతు చిన్నయ్యను అభినందించారు. స్థలాన్ని వెంటనే బిఎస్ఎన్ఎల్ కు అప్పగించి, పనులు ప్రారంభం చేయించి, గ్రామస్తులకు మొబైల్ సిగ్నల్స్ సమస్యలు తీరుస్తామన్నారు. రాళ్ళవాగు పై ఐరన్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

### అధికారుల సమన్వయంతో ప్రజల సమస్యలు దూరం చేయాలి

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



పెంబి, కడెం మండలాలలోని పలు గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు సమన్వయంతో వ్యవహరించి పరిష్కరించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. పెంబి, కడెం మండలాలలో ఇందిరమ్మ ఇండ్లు, రోడ్లు, వంతెనలు, సెల్ టవర్లు, తదితర మౌలిక సదుపాయాల కల్పన పనుల్లో అటవీ నిబంధనల కారణంగా ఆలస్యం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే పలుమార్లు సమస్యల పరిష్కారం పై అధికారులతో సమావేశాలు నిర్వహించడంతోపాటు, రెవెన్యూ శాఖ మంత్రి తో కూడా సమస్యల ప్రస్తావన జరిగిందని అన్నారు. త్వరలోనే మరోసారి మంత్రిని కలిసి, అటవీ అనుమతుల కారణంగా ఆగిపోయిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు. అటవీ అధికారులు తమ పరిధిలో ఉన్న అంశాల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని వివరించారు. అటవీ ప్రాంతాల్లో నివసించే ప్రజలందరికీ మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఇస్లాంపూర్ గ్రామంలో గ్రామపంచాయితీ, అంగన్వాడి భవనాలు ప్రారంభించారు. ఈ పర్యటనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, అటవీ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే, డిఆర్డిఓ విజయలక్ష్మి., డిపివో శ్రీనివాస్, డిఎంహెచ్ఓ రాజేందర్, వివిధ శాఖల అధికారులు స్థానిక గ్రామాల ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం

### మున్సిపల్ చైర్మన్ దంతగాని శ్రీనివాస్ గౌడ్



హుజూర్ నగర్: జూన్, 11 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో పట్టణంలోని 20, వా వార్డులో రూ. 20 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ స్థానిక కౌన్సిలర్లతో కలిసి శంకుస్థాపన చేశారుఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ హుజూర్ నగర్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే మున్సిపల్ పాలకమండలి ముఖ్య ఉద్దేశమని అన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డును సమానంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో మేము ముందుకు సాగుతున్నామని..ప్రజల ప్రాథమిక అవసరాలైన సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీరు,వీధి దీపాల ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.. 20వ వార్డులో రూ. 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం సంతోషంగా ఉంది. ఎక్కడా నాణ్యత లోపించకుండా, సకాలంలో ఈ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, మున్సిపాలిటీ ఫోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి, ఏఇ ప్రవీణ్ కౌన్సిలర్లు పులిచింతల వెంకటరెడ్డి, వల్లపు దాస్ కృష్ణ, సులువ చంద్రశేఖర్, కోడి ఉపేందర్, బెల్లంకొండ అమర్ దగ్గుపాటి బాబురావు, కోల్లపూడి చంటి, సైదా మేస్త్రి, చిన్నపంగు ప్రవీణ్ గౌడ్ సంఘం అధ్యక్షుడు పండ్ల హుస్సేన్ , లక్ష్మణ్, జగన్ అర్జున్, ఆసిఫ్, మున్సిపల్ సిబ్బంది వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# వరి ధాన్యం సేకరణలో చరిత్ర సృష్టించిన ప్రభుత్వ విప్పు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

## - కృతజ్ఞతలు తెలిపిన రైతులు



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూన్-11 వాయిస్ టుడే : పెద్దపల్లి నియోజకవర్గంలో గత రెండు నెలలుగా కొనసాగిన వరి ధాన్యం సేకరణ ప్రక్రియను రైతులకు ఎలాంటి ఇబ్బందులు, నష్టాలు కలగకుండా అత్యంత సమర్థవంతంగా నిర్వహించి విజయవంతంగా పూర్తి చేసినందుకు గాను ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు కు సుల్తానాబాద్ ప్రాంత రైతులు ఘన సన్మానం నిర్వహించారు. పెద్దపల్లిలో జరిగిన ఈ కార్యక్రమంలో వందలాది మంది రైతులు, రైతు ప్రతినిధులు, వ్యవసాయ అనుబంధ రంగాల ప్రతినిధులు పాల్గొని ఎమ్మెల్యే కు శాలువా కప్పి, పూలమాలలు వేసి తమ కృతజ్ఞతాభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైన నాటి నుంచి చివరి గింజ సేకరించే వరకు ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రత్యేక శ్రద్ధతో వ్యవహరించారని కొనియాడారు. రైతులు తమ పంటను విక్రయించే సమయంలో ఎదురయ్యే సాధారణ సమస్యలు అయిన తూకం ఆలస్యం, రవాణా ఇబ్బందులు, చెల్లింపుల జాప్యం, నిల్వ సమస్యలు వంటి అంశాలపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టి ఎక్కడా రైతులు ఇబ్బందిపడకుండా చర్యలు తీసుకున్నారని తెలిపారు. అంతేకాకుండా ఐకేపీ కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలు, హమాలీలు, లారీ యజమానులు, రైస్ మిల్లర్లు, మార్కెటింగ్ శాఖ అధికారులు జిల్లా ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే నిరంతరం సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ కొనుగోలు ప్రక్రియలో తలెత్తే ప్రతి చిన్న సమస్యను వెంటనే పరిష్కరించారని పేర్కొన్నారు. అనేక సందర్భాల్లో స్వయంగా కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిస్థితులను పరిశీలించి అవసరమైన సూచనలు ఇచ్చారని గుర్తు చేశారు. రైతులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే చొరవ అంకితభావం వల్ల ఈసారి వరి ధాన్యం సేకరణ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, వేగవంతంగా సాగిందన్నారు. రైతులకు మాత్రమే కాకుండా హమాలీలు, రవాణా కార్మికులు, ఇతర వ్యవసాయ అనుబంధ కూలీలకు కూడా ఉపాధి కల్పించే విధంగా మొత్తం వ్యవస్థను సమన్వయం చేశారని తెలిపారు. రైతు కష్టానికి తగిన గౌరవం దక్కేలా చేసిన నాయకుడిగా ఎమ్మెల్యే నిలిచారని కొనియాడారు. పెద్దపల్లి నియోజక వర్గంలో అమలు చేసిన వరి ధాన్యం సేకరణ విధానం రాష్ట్రానికి మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచేలా ఉందని రైతులు అభిప్రాయపడ్డారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ, ప్రతి సమస్యను తన సమస్యగా భావించి పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే విజయ రమణారావు నియోజకవర్గ రైతాంగం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా రైతుల అభ్యున్నతికి ఇదే విధమైన సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు గెలు కొమురయ్య, పల్లె నల్ల ముత్యాలు, జునగరి భూమయ్య, గిర్గుల ప్రభాకర్, మ్యారవేణి లక్ష్మయ్య, జునగిరి చంద్రయ్యతో పాటు వివిధ సహకార సంఘాల అధ్యక్షులు, మార్కెట్ కమిటీల చైర్మన్లు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో సుల్తానాబాద్ ప్రాంత రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రైతుల ప్రేమాభిమానాలు, విశ్వాసమే తనకు మరింత బాధ్యతను కల్పిస్తున్నాయని ఎమ్మెల్యే విజయ రమణారావు ఈ సందర్భంగా పేర్కొంటూ, రైతుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**